సంపుటము I

నెం. 2

4 జనవరి, 1990

గురువారము

( శక సం. ౧౯౧౧ పుష్యం ౪ )

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయసూచిక

పేజి నెం.


1. ప్రమాణము లేక ప్రతిజ్ఞ స్వీకారము .. 53

2. సభాపతి ఎన్నిక .. 58

3. ప్రకటనలు :

   1. సభా కార్యక్రమాల సలహా సమితి ఏర్పాటు .. 98

   2. గవర్నరు ప్రసంగం సా. 4–00 గం.లకు .. 48



ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే శాసన సభ ముద్రణాలయమున, హైదరాబాదునందు ముద్రించబడినది.

1990

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| తాత్కాలిక సభాపతి | : | శ్రీ వి. సాంబశివ రాజు |
| కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎ. వి. జి. కృష్ణమూర్తి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | | శ్రీ పి.వి.కె.ఎల్.ఎన్.వి. రాఘవశర్మ |
| | | శ్రీ టి. మురళీధర రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ వి.వి. భాస్కరరావు |
| | | శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి |
| | | శ్రీమతి ఎస్. జి. సుమిత్రాబాయి |
| | | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| | | శ్రీ బి. వి. రామారావు |
| | | శ్రీ జి. రంగారెడ్డి |
| | | శ్రీ కె. శౌరిరెడ్డి |
| | | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం. హెచ్. కేశవరావు. |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

**అధికార నివేదిక**

---

తొమ్మిదవ శాసనసభ

---

(మొదటి సమావేశము : రెండవ రోజు)

గురువారము, జనవరి 4, 1990

(సభ ఉదయం 9—00 గంటలకు సమావేశమైనది)

(తాత్కాలిక సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

## ప్రమాణము లేదా ప్రతిజ్ఞా స్వీకారము

**తాత్కాలిక సభాపతి :**—నిన్నటి రోజున ప్రమాణ స్వీకారము చేయని సభ్యులు యీ రోజు ప్రమాణ స్వీకారము చేస్తారు.

(శ్రీ ఎస్. వరదరాజులు రెడ్డి, శ్రీ కె. వివేకానంద ప్రమాణ స్వీకారము చేసి, రిజిస్టరులో సంతకము చేశారు)

## సభాపతి ఎన్నిక

తాత్కాలిక సభాపతి :—ఆంధ్ర ప్రదేశ్ విధాన సభ కార్య విధాన కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని ఏడవ నియమమును అనుసరించి సభాపతి పదవికి యథావిధిగా నిర్దేశము చేయబడిన సభ్యుల పేర్లను, ప్రతిపాదికుల పేర్లను ముందుగా సభకు నేను చదివి వినిపించవలసి యున్నది.

1. అభ్యర్థి పేరు : శ్రీ పి. రామచంద్రా రెడ్డి.
   ప్రతిపాదించిన వారు : డాక్టర్ యం. చెన్నారెడ్డి.
2. అభ్యర్థి పేరు : శ్రీ పి. రామచంద్రారెడ్డి.
   ప్రతిపాదించిన వారు : శ్రీ యన్. టి. రామారావు.
3. అభ్యర్థి పేరు : శ్రీ పి. రామచంద్రా రెడ్డి.
   ప్రతిపాదించిన వారు : శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు.
4. అభ్యర్థి పేరు : శ్రీ పి. రామచంద్రా రెడ్డి.
   ప్రతిపాదించిన వారు : శ్రీ సి. నర్సిరెడ్డి.
5. అభ్యర్థి పేరు : శ్రీ పి. రామచంద్రా రెడ్డి.
   ప్రతిపాదించనవారు : శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్.

---

* An asterisk before the name indicates confirmation by the Member

6. అభ్యర్థి పేరు : శ్రీ పి. రామచంద్రా రెడ్డి.
ప్రతిపాదించిన వారు : శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు.

7. అభ్యర్థి పేరు : శ్రీ పి. రామచంద్రా రెడ్డి.
ప్రతిపాదించిన వారు : శ్రీ బి. వెంకటేశ్వర రావు.

యథావిధిగా నామ నిర్దేశము చేయబడిన అభ్యర్థి శ్రీ పి. రామచంద్రా రెడ్డి గారు ఒక్కరే అయినందున, సభాపతి పదవికి శ్రీ పి. రామచంద్రా రెడ్డి గారు యథావిధిగా ఎన్నుకోబడినట్లు ప్రకటించుచున్నాను. ఈ సభా కార్యకలాపాలను నిర్వహించడంలో నాకు హృదయపూర్వక సహకారాన్ని అందించి నందుకు మీ అందరికీ నా కృతజ్ఞతలు. ఇక మీదట మీరు జరిపే చర్చలు జయప్రదం కావలెనని కోరుచున్నాను. శ్రీ పి. రామచంద్రా రెడ్డిగారికి నా హృదయపూర్వక అభినందనలు అందజేయుచూ సభాపతి స్థానాన్ని అలంకరించవలసిందిగా వారిని కోరుచున్నాను.

(ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్షనాయకుడు యితర ప్రతిపక్షనాయకులు, శ్రీ పి. రామచంద్రా రెడ్డిగారిని అధ్యక్షస్థానమునకు సగౌరవముగా తీసుకువెళ్ళి ఆశీలను గావించిరి).

ముఖ్యమంత్రి (డాక్టర్ యం. చెన్నారెడ్డి) :—అధ్యక్షా, మన రాష్ట్ర శాసన సభ స్పీకరుగా, మీరు ఆదర్శవంతంగా, ఏకగ్రీవంగా అన్ని పార్టీల యొక్క సమ్మతితో, సహకారముతో ఎన్నిక అయినందుకు ప్రత్యేకంగా నేను అభినందిస్తున్నాను. ఆ సత్సాంప్రదాయాన్ని భవిష్యత్తులో నిలబెడుతూ అసెంబ్లీ కార్యక్రమాలను, అసెంబ్లీని హుందాతనంగా జరిపించగలరని మాకు సంపూర్ణ విశ్వాసం వుంది. మెదక్ జిల్లాలో చాలా సంవత్సరాల నుండి—1950 నుండి—ప్రముఖమైన పాత్ర వహిస్తూ మీరు రాజకీయాలలో అనేక కార్యక్రమాలు చేస్తున్న సంగతి వ్యక్తిగతంగా నాకు బాగా తెలుసు. తమరు అందరికి కలుపుకొని, అందరితో స్నేహంగా వుంటూ, అందరికి కావలసిన వారుగా తయారు అయినటువంటి రాజకీయ నాయకులు గాబట్టి అన్ని రాజకీయ పార్టీల సమ్మతితో యీ విధంగా ఎన్నిక కావడానికి అవకాశం కలిగింది. కాంగ్రెస్ సంస్థలో మీరు చేసిన సేవ, మెదక్ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలలో మీరు చూపినటువంటి పట్టుదల, మీ వృత్తిలో పెద్ద పేరు పొంది బాగా అభిమానము సంపాదించిన వారుగా నాకు బాగా తెలుసు. అసెంబ్లీకి యిన్నిసార్లు వరుసగా ఎన్నుకోబడి, అసెంబ్లీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ఎప్పుడైనా తగాదాలు వచ్చినట్లు కనబడితే మీరు తమ సీటునుండి లేచి జోక్యం కలిగించుకొని సమన్వయ పరిచి ఎంతో విజయవంతంగా పరిష్కరించిన సంగతి తెలుసు. అది, అధ్యక్షులుగా యిప్పుడు బహుశ: ఎక్కువ అవసరం వుంటుంది. మీరు దానికి సమర్థులైన అధ్యక్షులు అనే దానిలో నాకు సందేహం లేదు. మీరు ఒక పార్టీలో, ఒక సభ్యుడిగా, ఒక కార్యకర్తగా, ఒక నాయకుడిగా వుండి ఏదైతే క్రమశిక్షణ చూపించారో, అధ్యక్ష పదవిలో ఆ క్రమశిక్షణ ఎంతో వుపయోగపడుతుందని మా అందరికి బాగా తెలుసు. మీరు ఆదేశము యివ్వడానికి, దానిని సరిగా

అర్థము చేసుకొని విప్పి చెప్పడానికి మీకు సమర్థత వుంది. కాంగ్రెస్ పార్టీ
నాయకుడిగా, ఈ శాసనసభా నాయకుడుగా కూడ మీకు అన్ని విధాల సహకారము
చేయడమే గాకుండా సభా మర్యాదలు కాపాడడానికి ఏ చర్య తీసుకున్నా కాంగ్రెస్
పార్టీ తరపున మేము సంపూర్ణ సహకారము చేస్తామనే మాట కూడ మనవి
చేస్తున్నాను. ఏది ఏమైనా మన రాష్ట్ర అసెంబ్లీయొక్క ప్రతిపత్తిని, ప్రజల 9-10 గం. ఉ.
ముందు మన వ్యవహార ధోరణిని, ప్రజల సమస్యలపట్ల చూపించే సహన భావాన్ని-
వాటిని మనం పరిష్కారం చేసేప్పుడు చూపించే సహన భావాన్ని– ఎదుటి
పార్టీతో మాట్లాడేప్పుడు మనం ఏ ధోరణిని అవలంభిస్తామో అవి బైట ప్రజలు
గమనిస్తూ ఉంటారని మాకు తెలుసు. మా పార్టీ కాని, మిగిలిన పార్టీలు కాని-
ప్రజాస్వామ్యంలో బాగా అనుభవం ఉన్నటువంటి పార్టీలు, నాయకులు ప్రజల
దగ్గరకు పోయి చెప్పిన మాటల విషయంలో ఇక్కడ చాలా జాగ్రత్తగా
ఉంటామనే మాట మీకు నేను సభానాయకుడిగా మనవిచేస్తున్నాను. అటువంటివి
ఏమైనా క్లిష్ట పరిస్థితులు వస్తే మీరు నిష్కర్షంగా ఏది సరైన పద్ధతి అనుకుంటారో
అలాగ ముందుకు పోతారనే దానిలో నాకు ఎటువంటి అనుమానం లేదు. అయినా
ఈ వ్యవహారాలలో ఉద్రేకాలు కాని, ఆవేశాలు కాని లేకపోతే మరొక వేరే
భావాలకు కాని అవకాశం ఉండకుండా ఈ సభా మర్యాదను కాపాడడానికి
అందరం మీకు సహకారం చేస్తామనే విశ్వాసం మీకు కలుగజేస్తున్నాను. మీరు
ఈ విధంగా ఎన్నికైనందుకు అభినందిస్తున్నాను. ప్రతిష్ట, సభా మర్యాద మీరు
చేసే పదవికి ఒక అలంకారంగా ఉండాలని మనవిచేస్తున్నాను. మీరు ఆ విధంగా
పెరిగి మొత్తం భారత దేశంలో మంచి పేరు తీసుకొని రావడానికి ఉపయోగ
పడాలని మనవిచేస్తున్నాను. అప్పుడప్పుడు ఆంధ్రప్రదేశ్ పక్షాన భారతదేశం
మంచి పార్లమెంటరీ డెలిగేషన్సుకు పోయేటప్పుడు మీకున్నటువంటి పేరును
ఉపయోగించి అంతర్జాతీయంగా కూడా మంచి పేరు తెచ్చుకోగలుగుతారని, దానికి
భగవంతుడు మీకు తోడ్పడాలని, ఆయురారోగ్యములను ప్రసాదించాలని
కోరుతున్నాను. మరొకసారి హృదయపూర్వకంగా మిమ్ములను అభినందిస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు (హిందూపూర్) :—అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్
8 వ శాసనసభ అధ్యక్ష పీఠాలంకృతులు శ్రీ పి. రామచంద్రారెడ్డిగారు
ఏకగ్రీవంగా అందరిచేత ఎన్నుకోబడి ఈ భారాన్ని నిర్వహించబూనినందుకు
తెలుగుదేశం పార్టీ తరపున, నా సోదరీసోదర సభ్యులందరి తరపున మీకు
హృదపూర్వకమైనటువంటి అభినందనలు తెలియజేస్తున్నాను. మీరు విజ్ఞులు,
రాజకీయ ద్రష్టలు, అనుభవజ్ఞులు. మీరు ప్రజాస్వామ్య పరిరక్షణలో ఆదర్శమైన
విధానం కలిగినటువంటి వ్యక్తి. కనుక ఈనాడు ప్రతిపక్షాలన్నీ ఏకగ్రీవంగా
మిమ్ములను ఎన్నుకోవడం మిమ్ములను మేము గౌరవించుకోనడమని నేను
హృదయపూర్వకముగా విశ్వసిస్తున్నాను, నమ్ముతున్నాను. ఇది ముఖ్యంగా
ప్రజాస్వామ్యానికి సంబంధించినటువంటి సభా కార్యక్రమం. అది మీ పర్య
వేక్షణలో జరుగుతుంది. కనుక దీనిలో ప్రజలే ఆరాధ్యులు కాని ప్రత్యేకమైన
విధానాలు కావు. సరైనటువంటి, సమమైనటువంటి న్యాయసమ్మతమైన విధానం
పేదవారికి అందించడమే మన ధ్యేయం కనుక అటువంటి సమాజ సంక్షేమానికి
న్యాయాన్ని అందించడంలో అందరికీ సర్వతోముఖమైన న్యాయం జరుపబడుతుంది

మీ అధ్యక్షతన అని నా పరిపూర్ణమైన విశ్వాసం. మాది కన్‌స్ట్రక్టివ్ అపోజిషను. ఏదైనా సరే సమాజానికి కాని, పేద ప్రజానీకానికి కాని సంబంధించినటువంటి ఆలోచనలలో, అవగాహనలో, నిర్ణయాలలో, అమలులో—అన్నింటికీ పూర్తిగా సహకరించడమే మా ధ్యేయం. ఆ తరువాత ఏదైనా సరే అనివార్య పరిస్థితుల వల్ల న్యాయానికి సమ్మతం కాని నిర్ణయం జరిగినప్పుడు, ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్యలు కాని మిగిలినవి కాని, ఇక్కడ జరిగినప్పుడు దానిని ప్రతిఘటించడమే మా ధ్యేయం. అది మా ఆదర్శం, అది మా ప్రజాసేవ. ఈ నాడు మీరు అధ్యక్ష పదవిలో ఉంటే మాకందరికీ సరైన న్యాయం జరుగుతుంది, అవకాశం ఇవ్వబడుతుంది, మా ఆలోచనలు, ఊహలు పూర్తిగా సభా దృష్టికి తీసుకొని రావడానికి అవకాశం కలిగించబడుతుందని నా పరిపూర్ణమైన విశ్వాసం. మేము ఇచ్చే ప్రగతి ప్రయోగ సూచనలు కాని ఆలోచనలు కాని సమాజ శ్రేయస్సుకు అంకితమై అనుసరించే అవకాశాలు మాకు తృప్తిగా కల్పించబడాలని మీపట్ల మాకున్నటువంటి పరిపూర్ణమైన విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాను. బలమైన ప్రతిపక్షమే ప్రజాస్వామ్యానికి ప్రాణం అన్నది అందరూ నుడివినటువంటి సత్యం. ప్రజా పాలనే దేశాభ్యుదయం. దేశాభివృద్ధికి పేదరిక నిర్మూలనే ఏకైక ఆలోచనా విధానం ఈ సభ ధ్యేయం కనుక అట్టి సుస్థిర, సుప్రతిష్ఠ విధాన పరిశీలనా వీక్షణం మా ప్రజాహిత సంరక్షణా చరణం కనుక మా సిద్ధాంతం, మా నీతి విధానం, మా అంకితమైన భావం ప్రజా ప్రతినిధులంగా మేము వెల్లడించే అవకాశం మీ పర్యవేక్షణలో మాకు లభించగలదని మా పరిపూర్ణమైన విశ్వాసం. ఏ పక్షం అయినా, ఎవరైనా ప్రజాప్రతినిధులు ఇక్కడికి వచ్చినవారం కనుక ప్రజా శ్రేయస్సే మా ధ్యేయం కనుక ప్రజా సమస్యలను మీ దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు-ప్రజాస్వామ్య విధానంలో ఏమైనా అవకతవకలు జరిగినప్పుడు పరిపూర్ణమైన ప్రాముఖ్యత నిచ్చి, గౌరవించి మా సూచనలు అందుకోవలసిందిగా మీకు సవినయంగా మనవి చేస్తున్నాను. ఇది మీకు తెలియనిది కాదు. మీరు ఎంతో విశిష్టమైన గౌరవాన్ని సంపాదించారు. ప్రజాస్వామ్య సుస్థిర విధానంలో మీరు 1984వ సంవత్సరంలో తీసుకున్నటువంటి నిర్ణయం నేను ఎప్పుడూ మరచిపోలేదని సవినయంగా మనవి చేస్తున్నాను ఇటువంటి స్వేచ్ఛా స్వాతంత్ర్య ప్రజాస్వామ్య విధానంలో మీరు ఈ అధ్యక్ష స్థానాన్ని అలంకరించడం ఈనాడు మాకు ఎంతో ఆనందదాయకమని మా ఆహ్లాదాన్ని నేను వ్యక్తం చేస్తున్నాను. కనుక మీ దీక్ష, మీ దక్షత, మీ నిర్వహణ పూర్తిగా ప్రజా స్వామ్యానికి దోహదం చేయగలవని మనవి చేస్తున్నాను. మీరు మీ కార్యక్రమ నిర్వహణలో కృతకృత్యులు కావాలని, విజయం పొందాలని, మీ పేరు సుస్థిరంగా నిలిచి పోవాలని మనవిచేస్తున్నాను. గౌరవమైనటువంటి ఈ శాసన సభాధ్యక్షులుగా ఉన్నతమైన విధానంలో ఆదర్శవంతంగా నిలిచిపోవాలని, మీకు భగవంతుడు పరిపూర్ణమైన ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని క్షేమ హృదయ పూర్వకంగా మనవి చేస్తున్నాను. మీ కార్యనిర్వహణలో మా పార్టీకి సంబంధించినంతవరకు నేను చెప్పిన పద్ధతులలో పూర్తిగా సహకారం ఇచ్చేటటువంటి బాధ్యతను మేము తీసుకొంటామని, మీ కార్య నిర్వహణ ధ్యేయ విధానమే మా

ధ్యేయమని ఈ సందర్భంగా మనవి చేస్తూ మిమ్ములను మరొకసారి అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి (శ్రీ కె. రోశయ్య):— అధ్యక్షా, ఈ రోజున తమరు ఏకగ్రీవంగా శాసనసభ స్పీకరుగా ఎన్నిక కావడం ఈ శాసనసభ చరిత్రలో మరొక మంచి ఘట్టం. ఇదివరలో ఎంతోమంది పెద్దలు ఈ అధ్యక్ష స్థానాన్ని నిర్వహించారు. వారు నెలకొల్పిన మంచి సాంప్రదాయాలన్నింటినీ ఇంకా మహోన్నతమైన సాంప్రదాయాలుగా తీర్చిదిద్దుతూ మీ పదవీకాలంలో నిర్వహించబడాలని మనసారా కోరుకుంటున్నాను. మీ సామర్థ్యాన్ని గురించి శాసనసభలో అనేక మందికి, బైట ఉన్నటువంటి వారికి తెలుసు.

తమరు యీ శాసనసభకు 6 పర్యాయాలు సభ్యులుగా యెన్నికయినారు. గత 6 పర్యాయాలు మీ కర్తవ్యాన్ని అత్యున్నతమైన రీతిలో నిర్వహించారనే గౌరవం తమరు సంపాదించినారు. కేవలం తమ పదవిని తమ నియోజకవర్గానికి పరిమితం కాకుండా జిల్లాకు మించి, రాష్ట్ర ప్రజలకు అనేక సందర్భాల్లో తమ సేవలను అందజేస్తూ వచ్చినారు. తమరు శాసన సభ కమిటీలలో ఆ కమిటీల కార్యకలాపాలకు ఒక వన్నె తీసుకుని వచ్చినారు. సామరస్యాన్ని తీసుకుని వచ్చినారు. ఎంత చిన్న అవకాశం లభించినా ఆ అవకాశాన్ని వినియోగించుకొని దానిని సద్వినియోగం చేసుకుంటూ వచ్చినారు తమరు నిర్వహిస్తున్న పదవికి రాణింపు తీసుకుని వచ్చినారు. ఇటీవల కాలంలో మన చట్ట సభలలో కొన్ని సందర్భాలలో కొంత ఆవేదనతో కూడిన అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇక ముందు మన శాసన సభ ప్రాంగణంలో అటువంటి సంఘటనలు జరగకుండా ఉండాలి. మన శాసన సభలో ఒక సమున్నతమైన సాంప్రదాయం నెలకొల్పుకుంటూ మన చర్చలు కొనసాగించబడాలని, నేను మనసారా కోరుకుంటూ ఆ రకంగా తమరు దీనిని నడిపిస్తారని నేను తమరిని ఒక ఎరుగున్న స్నేహితునిగా కోరుతున్నాను. కాంగ్రెసు పార్టీకి సంబంధించి తమకు మనవిచేస్తున్నాను. ఈ శాసనసభా స్పీకర్ గా తమరిని ఎంపిక చేసిన విషయం ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి గారు ప్రతిపక్షాల వారికి కూడా తెలియపరచి వారి సహకారాన్ని కూడా తీసుకునే దానికి ప్రయత్నం చేసినప్పుడు ప్రతిపక్షాలవారు యెటువంటి మినహాయింపు లేకుండా దీనికి అందరూ కలిసి వచ్చినారు. అందరూ తమరిని స్పీకర్ గా హర్షామోదాలతో ఎన్నుకోవడం జరిగింది. అందువల్ల యీ రకమైనా సాంప్రదాయంతో కాంగ్రెసు పార్టీ ప్రభుత్వ నడక కొనసాగించాలని ఆశిస్తూ తమ పదవీ కాలం జయప్రదం కావాలని, యెటువంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా చూడాలని, యీ శాసనసభ ప్రగతి పెరగాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. 9-20 ఉ.

శ్రీ వి. నాగేశ్వరరావు (ఖమ్మం) :—అధ్యక్షా, తమరు యీ 9వ శాసన సభకు స్పీకర్ గా యేకగ్రీవంగా యెన్నికయినందుకు నా తరఫున, మా భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ 9వ శాసన సభలో యీ రాష్ట్రాన్ని ఎదుర్కొ-నేటటువంటి అనేక సమస్యలు, ఈ సామాజిక ప్రగతి కోసం చట్టపరమైన నిర్ణయాలు తీసుకుని ఈ రాష్ట్రం యొక్క

సామాజిక ప్రగతిని పెంచగల్గుతారనే విశ్వాసం నాకు ఉంది. అప్పుడు శాసన సభ వ్యవహారాల మంత్రిగారు ప్రస్తావించినట్లుగా అనేక చట్ట సభలలో యీనాడు చోటు చేసుకొనేటటువంటి అవాంఛనీయ సంఘటనలు తమరు సభాపతిగా ఉన్న కాలంలో నివారించబడాలని, రాష్ట్ర ప్రగతిని దృష్టిలో పెట్టుకుని వాటిని నివారించడానికి మాపార్టీ సంపూర్ణ సహకారం అందచేస్తుందని తెలియజేస్తూ హృదయ పూర్వకంగా అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):—అధ్యక్షా, యీ 9వ శాసన సభకు తమరు సభాధ్యక్షునిగా యేకగ్రీవంగా యెన్నికయినందుకు మా పార్టీ సి.పి.ఎం. తరపున, నా తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. తమరు యీ పదవికి యెన్నిక కావడం వాస్తవంగా సభకు నిండుతనంగా ఉంటుంది; అని విశ్వసిస్తున్నాను. ఎందుచేతనంటే గత నాలుగు సార్లు తమరు శాసన సభ్యులుగా ఎన్నిక కావడము, కాంగ్రెసు శాసన సభ్యులుగా, స్వాతంత్ర్య శాసన సభ్యులుగా ఉండి తమ అనుభవాలు దృష్టిలో పెట్టుకుని నేను నమ్ముతున్నదేమిటంటే తమకు క్రమశిక్షణారాహిత్యానికి వ్యతిరేకత, క్రమశిక్షణ అంటే అనుకూలత పార్టీతో నిమిత్తం లేకుండా ఉన్నదన్నది గమనించినాను, ఇప్పుడు ఉన్న క్లిష్ట పరిస్థితులలో యీ శాసన సభకు ఎన్నికలు జరిగిన విషయం తమకు తెలుసు. ఈ సందర్భంలో తమరు యీ సభకు స్పీకరుగా యేకగ్రీవంగా యెన్నికయినారు. ఈ సభ యొక్క గౌరవం, ప్రజాస్వామ్య సాంప్రదాయాలను సంపూర్ణంగా గౌరవించి దీనిని నిలబెడతారని ఆశిస్తున్నాను. నమ్ముతున్నాను. ఎందుచేతనంటే యీ సభలో యెవరు ఏ పొరపాటు చేసినా దానిని నిష్పయంగా తమరు ఎత్తి చూపిన సందర్భం ఉంది. కనుక యిక్కడున్న సందర్భం కూడా యిదే కనుక అన్ని పక్షాల వారికీ న్యాయం చేకూర్చి మన సభ యొక్క సత్సాంప్రదాయాన్ని నిలబెడతారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు (మెట్పల్లి) :— అధ్యక్షా, యీ శాసన సభ సమావేశం అయిన వెంటనే చాలామంది సభ్యులు నోటి వెంట స్పీకర్ యెవరయితే బాగుంటుందనే అంశం వచ్చినప్పుడు శ్రీ పి. రామచంద్రారెడ్డిగారు అయితే బాగుంటుందనేది సంకల్పం అందరికీ కల్గింది. దీనికి కారణం యేమిటంటే యిప్పుడున్న రాజకీయాల అనుభవంతో పాటు తమరు శాసన సభలో యెన్నో చర్చలలో పాల్గొన్నారు. అధికార పక్షంలో, ప్రతిపక్షంలో అన్ని కోణాల నుండి శాసన సభ కార్యక్రమాలను చూసే అదృష్టం తమకు కల్గింది. తమరు సామర్థ్యంతో, చాకచక్యంగా శాసన సభలో యెన్నో దురదృష్టకరమైన సంఘటనలు సంభవించినప్పుడు వాటిని నివారించడానికి ప్రయత్నం చేసినారు. అందువల్లనే అన్ని పార్టీలు తమరిని స్పీకర్ గా ఉండాలని కోరడం జరిగింది. తమరు యేకగ్రీవంగా యెన్నికయినందుకు మా పార్టీ బి.జె.పి. తరపున, నా తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అభినందనలు తెలియజేస్తున్నాను. దీనితో పాటు ఒక మనవి చేసుకుంటున్నాను. ఈ శాసన సభా కార్యక్రమాల సందర్భంగా ప్రజా సమస్యలను ఈ సభ ముందుకు తీసుకువచ్చిన క్రమంలో, ఒక్కొక్కసారి దురదృష్టకరమైన వాతావరణాలు అనేకసార్లు వచ్చినాయి. దానిని నివారించడానికి తమరు యెన్నోసార్లు

ప్రయత్నం చేసినారు. ఇకముందు అటువంటి పరిస్థితులు సంభవించకుండా తమరు చేసే ప్రయత్నానికి మేము పూర్తిగా సహకరిస్తామని, తెలియజేస్తున్నా. ఈ శాసన సభలో సభ్యులు యే విధంగా ప్రవర్తిస్తున్నారో అని, వారి సమస్యలు పరిష్కారం యెట్లా ఉందని ప్రజలు చూస్తున్నారు. మనమందరం ప్రజలకు జవాబుదారులము. పార్టీ అనే వివక్ష లేకుండా అందరూ ప్రజలకు జవాబుదారీ. కాబట్టి మేము అందరం యీ సభలో క్రమశిక్షణతో వ్యవహరించవలసిన అవసరం ఉందని తమకు తెలుసు. తమరు యీ సభను హుందాగా నడిపించే ప్రయత్నంలో మా పార్టీ తరపున పూర్తి సహకారం ఉంటుందని తెలియజేస్తున్నాను. కనుక తమరు యినిషియేట్ తీసుకుని మొత్తం భారతదేశంలో యీ శాసన సభ ప్రవర్తన నియమావళిని రూపొందించడానికి ప్రయత్నం చేస్తే యిది మొత్తం భారతదేశంలో ఆదర్శప్రాయంగా ఉంటుంది. ఎందుచేతనంటే గతంలో జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకుని యీ సూచనలు చేసినాను. దీనితో పాటు మొన్న లోకసభ స్పీకర్ రబిరే గారు స్పష్టం చేశారు. రాష్ట్ర శాసన సభలు సమయాన్ని యెక్కువగా కేటాయించి, చాలా రోజులు శాసన సభా కార్యక్రమాలు నడుపుకోవాలని వారు సూచించడం జరిగింది. కనుక తమరు చొరవ తీసుకుని మన శాసన సభను చాలా రోజులు నడిపే విధంగా ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. రాజ్యాంగబద్ధంగా ఉన్నటువంటి దాని కొరకు మనం నడుపుకుంటున్నాము. మీరు 9-30 గం.
చొరవ తీసుకుని రాష్ట్ర శాసన సభ చాలా రోజులు వరకు నడిపే దానికి ఉ.
తమరు ప్రయత్నం చేస్తారని భావిస్తున్నాను. గతములో మనం చాలా రోజులు నుంచి చూస్తున్నాము—సభలో మంత్రులు యిచ్చిన ఎస్యూరెన్సులు, ముఖ్యమంత్రి గారు యిచ్చినటువంటి ఎస్యూరెన్సులు, హౌస్ కమిటీల రిపోర్టులు, మిగతా కమిటీల రిపోర్టులు నీటిమూటలుగాను, గాలిమాటలుగానే మిగిలిపోతూ వస్తున్నవి. భవిష్యత్తులో అటువంటి వాటిని తమరు నిరోధించాలి. ప్రభుత్వపరంగా యిచ్చే ఎస్యూరెన్సులు అవి నెరవేరేందుకు తమరు తోడ్పడాలని కోరుతున్నాను. యిదివరలో మనం చాలా సార్లు చూశాము. మైకులు విరగొట్టడం, విసిరివేయడం, బెంచీలు విరగొట్టడం, బెంచీలుఎక్కడంలాంటి సంస్కృతి గతములో యిక్కడ జరగడం, మనం చూశాము. అటువంటి సంస్కృతి పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నాను. మా పార్టీ తరపు నుంచి తమరికి హృదయపూర్వకమైన సహకారాన్ని అందచేస్తామని మనవి చేస్తున్నాము. ప్రజా సమస్యలు చర్చకు వచ్చినప్పుడు మా నోరు నొక్కకుండా మాకు ఖచ్చితంగా అవకాశం యివ్వాలని మరోసారి కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మఖ్తల్) :—అధ్యక్షా, తమరు ఈ సభకు ఏకగ్రీవంగా సభాపతిగా ఎన్నిక కావడం చాలా సంతోషదాయకం. అందుకు నేను, నా పార్టీ తరపున తమరికి హృదయపూర్వకమైన అభినందనలు తెలియచేస్తున్నాను. తమరిని గురించి ఈ సభలో గాని, ఆంధ్ర రాష్ట్రములోగాని ఎరుగని వారు చాలా తక్కువమంది ఉంటారని భావిస్తున్నాను. మీకు ఉన్న అపారమైన అనుభవాన్ని పురస్కరించుకుని ఈ సభ యొక్క హుందాతనాన్ని కాపాడుతూ ఈ సభయొక్క

స్థాయిని పెంచడంలో తమరు శాయశక్తులా ప్రయత్నం చేయాలని కోరుకుంటూ అందుకు మా సహాయ సహకారాలు సంపూర్ణంగా అందచేస్తామని మనవి చేస్తున్నాను. తమగు ఆదర్శప్రాయమైన స్పీకరుగా ఎదగాలనే కోరిక నాకు ఉంది. ఈ సందర్భంలో తమరికి ప్రత్యేకంగా మనవి చేసేది ఏమిటంటే— ఈ సభలో ఉండే శాసనసభ్యులు ప్రజల చేత ఎన్నుకోబడి వారు ప్రజా సేవ చేయాలనే తలంపుతో కంకణం కట్టుకుని యిక్కడకు రావడం జరిగింది. వారు అనుకున్న రీతిలో ప్రజలకు సేవ అందించాలంటే తమరియొక్క సహాయ సహకారాలు కావాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఈ సభకు జవాబుదారి, కాని గత అనుభవాల్ని బట్టి చూస్తే ఎప్పటికప్పుడు సమస్యలు దాట వెస్తూ, విషయాలు సభలోకి రాకుండా చేయడం అనేది గత ప్రభుత్వాలకు అలవాటు. ప్రభుత్వములో ఉండే సమాచారాన్ని రాబట్టి దానిని బట్టబయలు చేసే బాధ్యత శాసనసభ్యుడికి ఉంటుంది. కాబట్టి ఈ విషయంలో ఒడుదుడుకులు లేకుండా నడపడానికి తమరి యొక్క సహాయ సహకారాలు ఎంతో అవసరం ఉంటుందని తమరికి మరొకసారి మనవి చేస్తున్నాను. తమరికి ఎంతో అనుభవం ఉంది. గతంలో తమరు ఎన్నో సందర్భాలలో ఈ సభ డిసిప్లిన్ దాటిపోతూ ఉంటే—ఇన్‌డిసిప్లిన్ బయలుదేరుతూ ఉంటే తమరు అటువంటి సమయాలలో పార్టీ ప్రమేయం లేకుండా తమరు శాసన సభ్యులుగా ఈ సభయొక్క హుందాతనాన్ని కాపాడాలనే తాపత్రయంతో మీరు చేసిన ప్రయత్నాలు, మీరు ఈ సభ ఉచ్చస్థాయిని అందుకోవాలని చేసిన ప్రయత్నాలు నేను ఎన్నటికి మరచిపోలేను. తమరియందు మాకు సంపూర్ణమైన విశ్వాసం, గౌరవం ఉంది. ప్రభుత్వము ఏ విధంగా వ్యవహరించాలి, సభ్యులు ఏ విధంగా వ్యవహరించాలి అనే విషయంలో తమరికి సంపూర్ణమైన అవగాహన ఉంది. కాని గతములో ప్రశ్నలు, రూలు 304, 74 క్రింద మేము నోటీసులు యిస్తే వాటిని సభలోకి రాకుండా అణచి పెట్టాలనే ఫీలింగు సభ్యులకు ఉంది అటువంటి ఫీలింగు నాకు కూడా ఉంది. ఇక ముందు అట్లాంటి వాటికి అవకాశం లేకుండా ప్రజలు కోసం చేస్తున్నటువంటి పనులు ప్రజలకు తెలియాలి. అది వారికి లాభం, ప్రభుత్వము యొక్క ధర్మం, కర్తవ్యం, ఆ విధంగా వ్యవహరించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది ఈ విషయంలో మీరు మా రెస్క్యూకు రావాలి. తమరు కాంగ్రెసు పార్టీకి చెందిన వారైనప్పటికి మీరు సభ యొక్క అధ్యక్షులుగా ఉంటున్నారు కాబట్టి మీరు అందరి యొక్క సమస్యలను తీర్చే విషయంలో మీరు పూర్తి సహకారాన్ని మాకు అందిస్తారనే ఆశ, నమ్మకము నాకు ఉంది దానికి ఎంతో ధైర్యము, సాహసము అవసరం. అవి తప్పక మాకు అందిస్తారని ఆశిస్తూ తమరికి నా తరపున, నా పార్టీ తరపున మరొకసారి అభినందనలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. ఓంకార్ (నరసంపేట):—అధ్యక్షా, బహుశా ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ చరిత్రలో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నిక కావడం అనేది చాలా అరుదైన సంఘటన. మీకు అట్లాంటి శుభ అవకాశం లభించింది. ఆ శుభ అవకాశాన్ని పురస్కరించుకుని ఈ శుభ సమయంలో తమరికి నా తరపున—నా పార్టీ యం.సి.పి.ఐ. తరపున అభినందనలు తెలుపుకుంటున్నాను. మీరు పొగడ్తలు అంటే యిష్టపడరు. మీ మనస్తత్వము నాకు తెలుసు. సందలకు మీరు కుర్చీంగిపోయేవారు కాదు.

ఈ సభలో ఒక నియమావళి రూపొందించుకున్నాము. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ విధంగా వ్యవహరించడంలో — మీలో స్వేచ్ఛ, స్వతంత్ర లక్షణాలు ఉన్నాయి. 1972 సంవత్సరము నుంచి మీతో నాకు ఏర్పడిన పరిచయంతో నాకు కలిగినటువంటి అనుభవం ఉంది. మీరు గతంలో శాసనసభ్యులుగా అనేక సందర్భాలలో మీరు ప్రవర్తించిన తీరు చూసినట్లయితే సభా మర్యాదను కాపాడే విధంగా మీరు వ్యవహరించే లక్షణాలు మీలో ఉన్నాయి. శాసనసభా వ్యవహారాలలో ఇదివరకు పని చేసినటువంటి అధ్యక్షులు ఒక్కొక్కరు ప్రత్యేకమైన విశిష్టతను సంతరించుకున్నారు. వారి అందరి యొక్క మంచిని, విశిష్టతను తీసుకొని ఇంకా మీరు సువిశిష్టతను పెంపొందించాలని మనవి చేస్తున్నాను. పాలక పక్షానికి, ప్రతిపక్షానికి వైరుధ్యము ఉంటుంది. ప్రజా సంక్షేమానికి దానిని మార్చుకుంటే ఉపయోగకరంగా ఉంటుంది. ఆ సందర్భములో నేను, మిమ్మల్ని, కాంగ్రెసు పార్టీ వారిని అభినందిస్తూ ఒక విషయాన్ని విన్నవించుకుంటున్నాను. ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వడం — ప్రతిపక్షాలు చేస్తున్నటువంటి విమర్శలు, సూచనలను అధ్యక్షులు పరోక్షంగా జోక్యము చేసుకోకుండా ఉండే స్వేచ్ఛ, స్వాతంత్ర్యము వారికి ఉండాలి. ఇది చాలా అవసరం. ఆ 9—40 ఉ.
విషయంలో కాంగ్రెసు పార్టీ తప్పనిసరిగా వ్యవహరిస్తుందని, ఎలాంటి జోక్యము చేసుకోదని నేను విశ్వసిస్తున్నాను. మరొకసారి మిమ్మల్ని అభినందిస్తూ, నాస్తు మా ప్రతిపక్షము వైపు ప్రత్యేకమైన దృష్టిని మరల్చాలని ప్రజాస్వామ్యములో వుండవలసిన సహజ తూకాన్ని ప్రదర్శించాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

شری محمد امان اللہ خان :— ( چندرائن گٹہ ) محترم جناب اسپیکر صاحب یہ بڑی خوشی کی بات ہیکہ آج ۹ ویں اسمبلی کیلئے تمام پارٹیوں نے بغیر کسی نزاع کے آپکو اسپیکر منتخب کیا ہے ۔ میں گذشتہ ۱۹۷۸ع سے آپکے ساتھ اسمبلی میں ہوں ۔ میں آپ سے بخوبی واقف ہوں ۔ اس لحاظ سے آپ کا جو انتخاب ہوا میں تمام ایوان کو مبارکباد دیتا ہوں اسکے ساتھ ساتھ ڈاکٹر ایم جنا ریڈی صاحب کو بھی مبارکباد دیتاہوں جنہوں نے ایک اچھے اسپیکر کا انتخاب کیا ہے ۔ ہم بھی الجھن میں تھے کہ کون اسپیکر ہونگے وہ الجھن دور ہوگئی ۔ اسمبلی کی تمام کاروائی جو کچھ بھی ہوتی ہے وہ آپکی طرف سے منتخبہ ہوتی ہے ۔ اکثر دیکھا گیا ہیکہ کسی وقت بھی جانبداری کا اظہار کیا گیا تو اپوزیشن برہم ہوجاتے ہیں لیکن آپ نے بحیثیت ممبر اپوزیشن میں بیٹھکر ۱۹۸۰ع سے ۱۹۹۰ع تک جو مظاہرہ کیا ہے اس سے ہر ایک واقف ہے ۔ میں آپکو مبارکباد دیتا ہوں ۔ لیکن اسکے ساتھ ساتھ میں آپ سے درخواست کرتا ہوں اور توقع بھی رکھتا ہوں مائنارٹیز اور اردو کے تعلق سے جو نا انصافیاں ہوتی ہیں ان مسائل پر ہمیں زیادہ سے زیادہ وقت دینگے کیونکہ آپ بھی اردو میڈیم سے تعلیم حاصل

کئے ہیں - آپ رنگا ریڈی اور میدک ڈسٹرکٹ اور حیدرآباد کے مسائل سے بھی واقف ہیں - میں پھر ایک بار کہونگا کہ مائنارٹیز اردو کے ساتھ نا انصافی اور مسلمانوں کے مسائل پر ہمیں زیادہ سے زیادہ وقت دیں - میں آپ سے قوی توقع رکھتا ہوں کہ آپ ہمیں وقت دینگے - پھر میں اور میری پارٹی کی جانب سے بھی آپکو دلی مبارکباد دیتا ہوں -

శ్రీ వి జగపతిరావు (కరీంనగర్):— అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా స్పీకరుగా ఎన్నికయిన సందర్భంలో మా ఇండిపెండెంట్స్ వైపు నుండి హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. రాజకీయరంగములో, పారిశ్రామిక రంగములో, విద్యారంగములో, సభాకార్యక్రమాలలో అత్యంత ప్రతిభా పాటవాన్ని చూపిన తమరు, స్పీకరుగా తప్పనిసరిగా, సభను హుందాతనంగా నడిపిస్తారనడంలో నాకు ఎలాటి సందేహముగాని, అనుమానముగాని లేదు. అసెంబ్లీ సభ్యులుగా, విద్యారంగము చూస్తే ఉస్మానియా యూనివర్సిటీ, అగ్రికల్చర్ యూనివర్సిటీలోనూ దీక్షగా, పట్టుదలగా మంచి అనుభవమును గడించిన విషయం అందరికి తెలియును. ఈ సందర్భంలో ముఖ్యముగా సభలో జరిగిన కార్యక్రమాల విషయంలో నిన్న తమరు ప్రెస్ వారికి చెప్పిన విషయాలు సభ్యులందరూ గమనించే వుంటారు. మీరు పంచాయితీ సమితి అధ్యక్షులుగా పని చేశారు. ఫయిప్ టైమ్స్ అసెంబ్లీ సభ్యులుగా ఎన్నికయి, ఎంతో అనుభవాన్ని గడించారు గనుక, తమరు స్పీకరుగా హౌస్‌ను హుందాగ నడిపిస్తూ, గొప్పగా రాణిస్తారని చెప్పడంలో అనుమానము లేదు. పారిశ్రామిక సమాఖ్య అధ్యక్షులుగా ముఖ్యంగా మీరు లెజిస్లేటర్‌గా మీరు చూపిన దీక్ష, పట్టుదల ప్రతిభా సాంప్రదాయాలు ఇక్కడ అందరికీ తెలుసు. ఈ సందర్భంలో ముఖ్యంగా సభలో జరిగిన కార్యక్రమాల విషయంలో నిన్న మీరు ప్రెస్ వారికి చెప్పిన విషయాలు సభ్యులందరూ గమనించే వుంటారు. గత 27–30 సంవత్సరాలలో అల్లర్లకు దిగజారడమో లేక పోడియంలోకి వెళ్ళి కూర్చోవడమో—దాన్ని సభ్యులందరూ గమనిస్తే బాగుంటుంది. రాబోయే కాలంలో అలాంటి అల్లర్లు జరగనీయకుండా, సభ యొక్క హుందాను కాపాడడానికి దోహదము చేస్తారని తమరు చెప్పకమునుపే చెప్పినట్లుగా నేను గుర్తిస్తున్నాను. కొందరు నాయక మహాశయులు చెప్పినట్లుగా సభ్యులు చెప్పిన పద్ధతిలోనే మీకు సహకరిస్తామని అన్నట్లుగా కాకుండా, మీరు చెప్పిన పద్ధతిలో మీకు సహకరిస్తామని చెబుతూ, మరొకసారి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, తప్పకుండా తమరు సభకు హుందాతనాన్ని తీసుకొని వస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Minister for Transport and Sugar Industry (Sri G. V. Sudhakar Rao) :— Mr. Speaker, Sir, I heartily congratulate you on your unanimous election. as the Speaker of this august House. I very rightly recall that about 20 years back, when you were in the University, you had exhibited the same qualities of leadership and you were know as a good man. I am sure that those qualities will further sustain you in your life I am happy that you had given me an opportunity to give expression to those qualities. Even when you

were a student, in respect of your discussions, guidance association and sharing political though , you were very responsible. I am very happy that now you have occupied the highest position of Speaker. I am very confident that as Speaker you would demonstrate your qualities of neutrality, impartiality, independence and reasonableness and would be exemplary. With these few words, I once again take this opportunity to congratulate you and wishing you best of luck.

రోడ్లు, భవనముల శాఖా మంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి):—అధ్యక్షా, అందరం ఆశించేదే జరిగింది. కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ గాని, మా నాయకుడు డా.మర్రి చెన్నారెడ్డి గారు గాని, మీరైతేనే ఆ పదవికి సరియైన వ్యక్తియని నిర్ణయించి, మీకు అప్పగించారు; ఆ పదవి. ఈనాడు శాసన సభ అధినేత, మీకు అభినందన గుచ్ఛము అందజేస్తున్నాను. మీరు న్యాయశాస్త్ర కోవిదులు. న్యాయవాదులు, ఇంతకు ముందు స్పీకర్లకు, సభ్యులకు మధ్య లేక ప్రభుత్వ పక్షాలకు మధ్య ఏవైనా చిన్న చిన్న వివాదాలు వచ్చినప్పుడు తమరే మధ్యవర్తిగా వ్యవహరించి ఎన్నో సత్సంప్రదాయాలను నెలకొల్పే దానికి తోడ్పడ్డారు. You have acted as friend, philosopher and guide. ఇక మీరు ఐ.డి.సి. చైర్మన్‌గా, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ చైర్మన్‌గా, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. సభ్యులుగా 1972–78 మధ్య కాలములో నేను శాసన సభ్యుడిగా మీతో వుండే మహాద్భాగ్యము కలిగినప్పుడు, మీరు శాసన సభలో అనేక విషయాలు మీ సంస్థల తరపున ప్రస్తావిస్తూ వుంటే, నిజంగా కూడా మీరు ఎంతో మెప్పు పొందారు ఆ నాడు. అప్పటి మీ ఉపన్యాసాలు 9–50 గం.
ఇప్పటికి జ్ఞాపకము వస్తున్నాయని మనవి చేస్తున్నాను. ఈనాడు సత్ సాంప్ర ఉ.
దాయాలు, మహోన్నతమైన సాంప్రదాయాలు, మహోత్కృష్టమైన సాంప్ర దాయాలు తమరు నెలకొల్పుతారని అనడంలో నాకు సందేహం లేదు. ఇంతకు ముందు మిత్రులు గౌరవ సభ్యులు ఓంకార్ గారు మాట్లాడుతూ యీ ట్రెజరీ బెంచెస్ నుంచి స్పీకర్ గారి మీద ఏ విధమైన వత్తిడి తీసుకురాకూడదనే అర్థం వచ్చేట్లు మాట్లాడారు ఈ విషయంలో నేను ఒకటి మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు ఆ విధంగా ప్రెసిడెంటు ఉంటే ఉండవచ్చును గాని యిపుడు మాత్రము నా నమ్మకం ఏమిటంటే డాక్టర్ చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా గాని ఇతర మంత్రులు అయిన మేము గాని యీ ట్రెజరీ బెంచెస్ నుంచి ఏ వ్యక్తి గాని ఫలానా విధంగా రూలింగు యివ్వాలని ఆజ్ఞాపించము, ఏ పరిస్థితులలోనూ head of the State. జోక్యము పెట్టుకునే పరిస్థితి ఉండదని మనవి చేస్తున్నాను. మేము అందరమూ కూడా యీ పార్లమెంటరీ డెమొక్రసీ మూడు పువ్వులూ, ఆరు కాయలుగా ఉండాలని, యీ విధాన సభ అటానమస్ బాడీగా ఉండాలని చూస్తున్నాము. అట్లాగే యీ శాసన సభ సిబ్బంది కూడా తమ వద్ద స్వేచ్ఛగా వ్యవహరించవచ్చును. మా ప్రభుత్వము ఎవరిని వత్తిడి చేసి రూలు 74 క్రింద గాని, ఎడ్జరన్ మోషన్ క్రింద గాని యితర విధాల, వచ్చే వాటిని గాని తన యిష్టప్రకారం, రూల్సు ప్రకారం ఎడ్మిట్ చేసుకోవచ్చును. మా నాయకుడు వత్తిడి చేసి చెప్పడం గాని, టెలిఫోను చేసి ఎడ్మిట్ చేయవద్దని చెప్పడం గాని జరగదని మనవి చేస్తున్నాను.

(శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు, శ్రీ శివరామ రాజు మొదలైన సభ్యులు లేచి మాట్లాడబోయారు)

(Hon. Speaker rose from the Chair)

Mr. Speaker ;— When th. Speaker is on his legs everybody, including the Ministers, should occupy their seats. I request the Hon. Minister to continue his speech.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— ఇప్పుడు ముఖ్యంగా నేను చెప్పబోయేది ఏమిటంటే యీ సభలో ఇండిపెండెంటు ఎం.ఎల్.ఏ.లు ఉన్నారు. వారిని కాపాడవలసిన బాధ్యత స్పీకరుగారిమీద ఉంది. గత రెండు సంవత్సరాలలో నేను యిదే సభలో ఇండిపెండెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు నాకు మాట్లాడడానికి అవకాశం యివ్వలేదు.

మిస్టర్ స్పీకర్ :— నేను అందరికీ అవకాశం యివ్వడానికి యిక్కడ ఉన్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— గత రెండు సంవత్సరాలలో నేను యీ సభలో ఇండిపెండెంటు సభ్యుడిగా ఉండి, నేను ఎంతో మానసిక క్షోభకు గురి అయినాను.

Mr. Speaker :—There is plenty of time for that. Please confine yourself to wishing me good luck.

Sri Nallapureddy Srinivasul Reddy :— I am appealing to you to protect the interests of independents గత రెండు సంవత్సరాలలో నేను మానసిక క్షోభకు గురి అయినాను కాబట్టి యీవిధంగా మాట్లాడుతున్నాను. నేను ఇండిపెండెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు ఆ విధంగా జరిగింది కాబట్టి ఆ విధంగా జరగకుండా ఇండిపెండెంటు సభ్యులకు కూడా వారికి ఉన్న హక్కులు కాపాడాలని స్పీకరుగారిని కోరుతున్నాను. తరువాత ప్రతిపక్షములో ఉన్న సభ్యులని, ప్రభుత్వ పక్షములో ఉన్న సభ్యులని యీ విధంగా ఉండే దృక్పథం మార్చుకోవాలి. ఇప్పుడు ఎన్నికలు అయిపోయినాయి. ఆ పొలిటికల్ పోరాటము అయిపోయింది. కాబట్టి ప్రతిపక్షమువారు ప్రభుత్వ పక్షమువారికి సహకారం అందించాలి. ఇప్పుడు పొలిటికల్ బాటిల్ అయిపోయింది. ఈ విషయంలో ఓంకార్ గారిని నేను అభినందిస్తున్నాను. In this House the Speaker is the lawyer, Chief Minister is the Doctor and the Opposition Leader is the actor. ఇక్కడ అందరూ సభ్యులూ, పార్టీ నాయకులూ కూడా యీ పార్లమెంటరీ ప్రజాస్వామ్య రక్షణకు తోడ్పతారని, సత్సాంప్రదాయాలు అభివృద్ధి చేయడానికి తోడ్పడతారని ఆశిస్తున్నాను. ఇప్పుడు స్పీకరుగా ఎన్నికయిన మీ వల్ల ఆ పదవి రాణిస్తుంది కాని, స్పీకరు పదవితో తమరు రాణించరని మనవి చేస్తున్నాను. తరువాత మేము అందరమూ కూడా యీ అసెట్స్ అండ్ లయబిలిటీస్ స్టేటుమెంట్సు యివ్వడానికి సిద్ధంగా ఉన్నాము కాబట్టి వెంటనే స్పీకరుగారు ఆ స్టేటుమెంటు కొరకు కాల్ ఫర్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :—I once again request the Hon. Minister to confine himself to the agenda.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—ఇదివరకటి శాసన సభలో తమరు హుందాతనంతో వ్యవహరించారు. ఇప్పుడు యీ శాసనసభలో తమరిని యునానిమస్‌గా యిక్కడ అన్నిపక్షాలవారు కలిసి స్పీకర్ పదవికి ఎన్నుకోవడం జరిగింది. అదే సహకారం ప్రతిపక్షాల వైపునుంచి ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ తమరు తొందర చేస్తున్నారు కాబట్టి యింతటితో నా ఉపన్యాసమును విరమిస్తున్నాను.

రెవెన్యూ శాఖా మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):—అధ్యక్షా, తాము యీ రోజు యీ సభాధ్యక్షుని స్థానానికి ఎన్నిక కావడము, అంతలోనూ యునానిమస్‌గా అందరు సభ్యులు అభిమానాన్ని, ప్రేమను పొంది తమరు ఆ స్థానాన్ని అలంకరించడం మా అందరికీ ఎంతో సంతోషంగా ఉంది. మిమ్ములను మేము అందరము హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. ముఖ్యంగా, అధ్యక్షా, యింతకుముందు 8 వ శాసన సభలో తమరూ, నేనూ ప్రక్కప్రక్కనే ఉన్న స్థానాలలో కూర్చున్నాము. ఏదైనా న్యాయపరమైన సమస్య యీ సభలో వచ్చినపుడు తమరు న్యాయవాదిగా మీకు ఉన్న అనుభవంతో యీ శాసన సభ వ్యవహారాలలో జోక్యము చేసుకుంటూ ఎపుడైతే యీ సభ అఫ్ ది ట్రాక్ పోయినపుడు యీ సభను మరల ట్రాక్ మీదకు తీసుకురావడంలో తమరు అనుసరించిన తీరు, పద్ధతి అందరి చేత హర్షామోదాలు పొందాయి. కనుక దీనిని యిక్కడ అందరి దృష్టికి తెస్తున్నాను. ఈ సభలో సభ్యుల హుందాతనాన్ని, గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత మా అందరిపైన ఉంది. మా అందరిచేత ఆ బాధ్యత నిర్వహింపచేయవలసిన బాధ్యత తమపై ఉంది. అది మా అందరికీ తెలుసు. తమరు ఎలాంటి రాజకీయాలకు లోనుకాకుండా పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తారనే నమ్మకం నాకు ఉంది. నిన్న తమపట్ల యీ ప్రతిపక్షాలు అవలంబించిన యాటిట్యూడ్ కూడా చూసినట్లయితే ఆ ప్రతిపక్షాలవారికి కూడా మనం అభినందించకతప్పదు. కాబట్టి యిక్కడ అందరి సభ్యుల సహకారం మీకు ఉంటుంది. ముఖ్యంగా కాంగ్రెసు పార్టీ నాయకులైన పెద్దలు మన ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు నిర్వహించిన తీరు దాని పరిణామము వల్లనే యిక్కడ చక్కని వాతావరణాన్ని సృష్టించడానికి అది దోహదం చేసిందని చెప్పక తప్పదు. ఈ విషయంలో మేము ఏ చొరవ అయితే చూపించామో, ఏ సహకారము అయితే చూపించామో అదే విధంగా ప్రతిపక్షాల వైపు నుంచి కూడా అదే సహకారం అందుతుందని ఆశిస్తున్నాను. అటువంటి సహకారం అందించడంలో తమరు కూడా మాతో సహకారం అందిస్తారని యీ సభను నిర్వహిస్తారని మాకు పరిపూర్ణమైన విశ్వాసం ఉంది. ముందు ముందు మనకు ఎన్నో జటిలమైన సమస్యలు ఎదురవుతాయి. మీకు వున్న అపారమైన అనుభవంతో, ఒక న్యాయవాదిగా మీకు వున్న చక్కని పేరుతో, ఒక పార్లమెంటేరియన్‌గా మీకు వున్న నేర్పరితనంతో వాటిని అవలీలగా పరిష్కరిస్తారన్న భావనను, అభిప్రాయాన్ని మీరు నాలుగు కాలాలపాటు నిలబెట్టుకోవడానికి, మీరు విజయవంతంగా మీ కార్యక్రమాలను నిర్వహించడానికి 10–00 ఉ.

మా అందరి సహకారం వుంటుంది. భగవంతుడు మీకు ఆయురారోగ్య ఐశ్వర్యాలను, శక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తూ మరొక మారు మిమ్ములను అభినందిస్తూ సెలవు తీసుకోంటున్నాను

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డరు ఇక్కడకు రావడానికి మెటల్ డిటెకర్‌ను పెట్టారు. ఈ సాంప్రదాయం ఎప్పుడూ లేదు. మెటల్ డిటెక్టర్‌ను పెట్టి గౌరవ సభ్యులను అందులోంచి రమ్మంటున్నారు. ఇటువైపు నుంచి వచ్చే వాళ్ళకే మెటల్ డిటెక్టర్‌ను పెట్టారు. అందువల్ల అటునుంచి వచ్చే వాళ్లు కొందరు మెటల్ డిటెక్టర్ ద్వారా రాకుండా పోయే అవకాశం వుంది. మెటల్ డిటెక్టర్ పెట్టడం సభ్యులకు అంత మంచిది కాదు.

Mr. Speaker:—We will discuss it in the Business Advisory Committee. I have taken notice of your drawing in the attention We will discuss in the B.A.C. with the Floor Leader.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:— పెడితే రెండు వైపుల పెట్టండి. ఒక వైపునే పెట్టడం మంచిది కాదు.

శ్రీమతి ఎస్. ఉమా వెంకటరామ రెడ్డి (మేడ్చల్):— అధ్యక్షా, ఈ తొమ్మిదవ శాసన సభకు మీరు అన్ని పార్టీల అభిమానాన్ని, విశ్వాసాన్ని పొంది ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు మాకందరికీ సంతోషంగా వుంది. మేమందరం మిమ్మల్ని అభినందిస్తున్నాము. మీరు గతంలో శాసన సభ్యులుగా వున్నప్పుడు కూడా చాలా సందర్భాలలో గందరగోళ పరిస్థితులు ఏర్పడినప్పుడు చక్కగా అన్ని పార్టీల వారికి సలహాలు యిచ్చి సభా కార్యక్రమాలు బాగా జరిగేటట్టు తోడ్పడిన సంఘటనలు ఇప్పటికీ జ్ఞాపకం వస్తున్నాయి. అదేవిధంగా ఇప్పుడు కూడా అన్ని పార్టీలకు అతీతంగా సభా గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడుతూ సభా కార్యక్రమాలను నడుపుతారని నేను భావిస్తున్నాను. అయితే ఇందాక ప్రతిపక్షాల సభ్యులు మాట్లాడుతూ తమకు ఎక్కువ సమయాన్ని కేటాయించాలని కోరడం జరిగింది. అట్లా కాకుండా న్యాయంగా, ధర్మంగా అందరికీ సమయం ఇస్తూ సభా కార్యక్రమాలను చక్కగా నడిపిస్తారని భావిస్తున్నాను. ముందు ముందు మనకు ఎన్నో జటిలమైన సమస్యలు రావచ్చు. అలాంటి సందర్భాలలో మీ ఉద్యోగ ధర్మాన్ని చక్కగా నిర్వహిస్తారని భావిస్తూ, మీరు ఎప్పుడూ ఆరోగ్యంగా, ఐశ్వర్యంగా వుండి, అధిక ధైర్యసాహసాలతో ఈ సభను చక్కగా నడిపిస్తారని భావిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):— అధ్యక్షా, మీతో నా పరిచయం ఈరోజుది కాదు. పంచాయతీ రాజ్ వ్యవస్థ పుట్టినప్పటినుంచీ మీతో నాకు పరిచయం ఉంది. పదవికి ఎప్పుడో ఎన్నుకోబడవలసిన మీరు, ఈరోజు ఎన్నుకోబడడం నాకు పెద్ద ఆనందదాయకంగా లేనప్పటికీ కాంగ్రెస్ పార్టీ వారు మిమ్ములను స్పీకర్‌గా నిర్ణయించడం ఎంతో ఆనందదాయకమైన విషయం.

అధ్యక్షా, మీరూ, నేనూ 1962లో ఈ సభలోకి రావడం జరిగింది. ముఖ్యంగా మీరు 1984వ సంవత్సరంలో నిర్వహించిన పాత్ర ప్రజాస్వామ్య పరిరక్షణకై మీరు తీసుకొన్న నిర్ణయం—ఆరోజు బెంగుళూరులో నైతే నేమి, మైసూరులో నైతే నేమి ఆరోజు రాష్ట్రపతి ముందు జరిగిన సంభాషణ అయితేనేమి ఈరోజు వరకు కూడా మాకుజ్ఞాపకం వుందని మనవిచేస్తున్నాను నాతోపాటే కాకుండా, నా భార్య విమలాదేవిని కూడా శాసన సభ్యురాలుగా వున్నప్పుడు, మీరు కూడా శాసన సభ్యులుగా వుండడం-ఇలా మా కుటుంబ సభ్యులతో కూడా మీరు శాసన సభ్యులుగా వుండడం నాకు ఎంతో గర్వంగా వుందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఈరోజు మా ప్రతిపక్షనాయకులు మిమ్ముల్ను అభినందించడమే కాకుండా స్పీకర్ పదవికి మీ అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవంగా నిర్ణయించడం, ముఖ్యమంత్రి గారు మీ పేరు ప్రతిపాదించినందుకు వారినీ, మీ అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన ప్రతిపక్ష నాయకులను అభినందిస్తున్నాను. మీకు ఎన్నడో లభించవలసిన గౌరవం ఈరోజైనా లభించినందుకు సంతోషిస్తున్నాను. గతంలో మీరు శాసన సభ్యులుగా వున్నప్పుడు మీకు ఎన్ని క్రమాలు వున్నా వాటిని కాదని శాసన సభకు వచ్చి ఇక్కడ వుండి. అయ్యదేవర కాళేశ్వరరావు, బి. వి. సుబ్బారెడ్డి, పిడతల రంగారెడ్డి గార్లను మించి-శాసన సభ కార్యక్రమాల నిర్వహణలో శాసన సభాధ్యక్షులకు అవసరమైన సూచనలు ఇచ్చి కార్యక్రమాల నిర్వహణకు దోహదపడ్డారని నేను ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను మీరు ఇప్పుడు అధ్యక్షస్థానంలో వున్నారు. కాబట్టి ఆ సాంప్రదాయాన్ని సక్రమంగా నిర్వహిస్తారని మాకు పరిపూర్ణమైన విశ్వాసం ఉంది. ఆ నమ్మకంతోనే ప్రతిపక్షనాయకులు మా పార్టీ వారు మిమ్ముల్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి దోహదం చేయడం జరిగింది ఈరోజు శాసన సభా చరిత్రలోనే ఒక సువర్ణ ఘట్టమని మనవిచేస్తున్నాను. ఇందాకా మిత్రులు ఓంకార్ గారు చెప్పినట్లు ప్రతిపక్షాలు బలంగా వుంటేనే ప్రజాస్వామ్యం బలంగా వుంటుంది కాబట్టి మీరు మావైపు చూడాలని మరొకసారి మనవిచేస్తున్నాను. మీరు 1962లో మొదటిసారిగా శాసన సభకు ఎన్నికైతే 1990లో అంటే 28 సంవత్సరాల తరువాత మీకు ఈ గౌరవం రావడం ఎంతో ఆనందదాయకంగా వుందని మనవి చేస్తూ, మరొకసారి మీకు అభినందనలు తెలియజేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

Sri P. Asoka Gajapathi Raju (Vijayanagaram):—Speaker Sir, I am happy that I have been given an opportunty to congratulate you. We are meeting in rather unusual circumstances Sir. A lot of confusion exists. In the election itself 11,37,820 voters' intention could not be answered. These votes went invalid. The differnce between the Ruling and Opposition was about 9 lakh votes. Confusion crept in there itself, Unfortunately, confusion continued till yesterday morning.

(Many Members from the treasury benches rose up and Interrupted)

The basic thing in any democracy is that the Treasury Benches should have their way and the Opposition, their say If these rules

are sought to be reversed, I think, democracy becomes weak in future. The Government party friends are very very experienced. I, probably, do not have the type of experience which they have. But this confusion added on by the Minister's statements and ultimately, issue like the New Year's Greetings received such a state confusion. The Leader of the House does not know how to greet the Leader of the Opposition.

Mr. Speaker:— You kindly, as a senior legislator, realise that this is an occasion of felicitation. Kindly wish me good luck. There is ample time to discuss on any subject which you choose. Take my association which you, which your father and with your family and wish me good luck.

Sri P. Asoka Gajapathi Raju:—I wish you all the best of luck. Probably, in guiding the deliberation of this august House is not going to be easy when such confusion exists Sir.

Minister for Marketing and Ware-Housing (Sri M. Venkateswara Rao):—Let him say what is that confusion.

Mr. Speaker :— If you interrupt, confusion will increase more.

Sri P. Asoka Gajapathi Raju:—This is what I want to stress. Your working is not going to be easy with all this confusion. First time when the Speaker has been elected, enough confusion has been created here. This is the time when everybody tries to interrupt me; then, it has happened. Yesterday when your name came up, we saw the confusion. We hope that you will be able to handle the situations successfully in asking the Opposition to choose to have its say and with all the Treasury Benches, to choose to have their way. Thank you very much.

డా. జి. కుతూహలమ్మ (వేపంజెరి) :— అధ్యక్షా, 9వ శాసన సభ సమావేశానికి పాలకపక్షం, ప్రతిపక్షాల సహకారంతో, సంపూర్ణ సమ్మతితో ఏకగ్రీవంగా స్పీకర్‌గా నియమించబడిన మీకు నా హృదయపూర్వకమైన
10–10 ఉ. ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అలాగే, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. మనం, అక్కడ ప్రతిపక్షంలో కూర్చున్నప్పుడు, మీరు ఎప్పుడైనా శాసనసభలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినప్పుడు తొందర పడకూడదని, ఓర్పు వహించాలని, అది మేలు చేస్తుందని అనేవారు. "కుడి ఎడమలు అవుతాయని' కూడా చెప్పేవారు. ఈరోజు మీరు చూస్తున్నారు, 'కుడి ఎడమలు అయింది' మీరు ఈ విధంగా స్పీకర్‌గా కూడా ఎన్నిక కావడం గురించి మేము సంతోష పడుతున్నాము. ఇతర శాసన సభ్యులు, సోదరీమణులు మాట్లాడారు. ఈ శాసనసభలో అన్ని నోటీసులను మీరు విచక్షణాజ్ఞానంతో, మీకున్న న్యాయశాస్త్ర పరిజ్ఞానంతో అంగీకరించి, అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను. ముఖ్యంగా నేను మరొక విషయం మనవి చేస్తున్నాను మహిళలకు సంబంధించిన విషయాలు వచ్చినప్పుడుగాని, బలహీన వర్గాలకు, హరిజన, గిరిజనుల సమస్యలకు ఎక్కువ

ప్రాధాన్యతను ఇవ్వాలని మనవి చేస్తున్నాను. శాసనసభలో మహిళలు ఎక్కువగా ఎన్నికై వచ్చారు. మహిళలకు కూడా అవకాశాలు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే, గతంలో ప్రతిపక్షాల తరఫునగాని, మిత్రపక్షాల తరఫునగాని నేను ఒక్కదాన్నే ఉన్నాను. తరువాత శ్రీమతి ఈలి వరలక్ష్మి వచ్చికలిసింది. అప్పుడు మీకు తెలుసు, నియోజకవర్గ విషయాలుగాని, విధాన సంబంధమైన విషయాలుగాని, రాష్ట్ర సమస్యలు గాని చర్చించడానికి మేము ఇచ్చిన నోటీసులకు అవకాశాలు ఎక్కువరాలేదు. నా ఒక్క విషయం చెప్పడంలేదు, ప్రజా సమస్యలు, అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల సమస్యలు ఇచ్చినప్పుడు మీరు ఎక్కువ శాతం మహిళలకు ఇవ్వాలి. ఎందుకంటే, మీతో వచ్చి కలువడానికి చొరవ తీసుకోరు కనుక మీరు సభాముఖంగా అవకాశం ఇవ్వాలని కోరుకుంటూ, యీ శాసనసభకు మీరు ఎన్నిక అయినందులకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, మీకు ధైర్య సాహసాలు, మంచి ఆయురారోగ్యాలు ఇవ్వాలని తిరుపతి వెంకటేశ్వరస్వామిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు) :—అధ్యక్షా, తమరు శాసనసభకు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా ఆనందదాయకంగా ఉంది. సభానాయకులు మొదలుకొని ప్రతిపక్ష సభ్యులు, గౌరవసభ్యులందరు కూడా చెప్పారు. అయితే, నాకు సాధారణంగా వ్యక్తుల మధ్య వారి గురించి చెప్పడం అలవాటు లేదు. తప్పనిసరై ఒక మాటచెప్పదలచుకున్నాను. మీరు న్యాయ శాస్త్రములో చాలా అనుభవజ్ఞులు. సభాపతి స్థానానికి తగింది. ఉండాలి కూడా గత 5 ఏళ్ళు మీతో కలిసి శాసనసభ్యునిగా ఉన్నందుకు నాకు కొంత మంచి జరిగిందని నేను అభిప్రాయ పడుతున్నాను. ఏమిటంటే—ఈ శాసనసభ సాంప్రదాయాల గురించి, పాలంచాతనం గురించి, శాసనసభలో జరిగే సంఘటనల గురించి అనేక సందర్భాలలో మాట్లాడుకున్నాము. కమిటీలలో వ్యవహరించిన తీరు కళ్ల ఎదుట ఉన్నాయి. అలాగే, ప్రతిపక్షాలకు, ట్రెజరీ సభ్యులకు మధ్య వున్నటువంటి సంబంధాలు ఎట్లా ఉండాలి? అధ్యక్ష స్థానం అనేది ఎలా ఉండాలి అనేది కూడా తమరు అనేక సందర్భాలలో గుర్తుచేశారు. వీటిని కూడా దృష్టిలో పెట్టుకుని ఈ సభాప్రతిష్టను మీరు ఇంకా ఇనుమడింప చేయగలరని ఆశిస్తున్నాను. అధ్యక్షస్థానం అనేది దానికి ఇంటిగ్రిటీ ఉండాలి, మాడెస్టీ ఉండాలి, ప్రతిపక్షాలపట్ల సానుభూతి ఉండాలి, ఈ మూడు క్వాలిటీస్ లేకపోతే ఆ శాసనసభ స్థానం అనేది గందరగోళాన్ని సృష్టించడానికి అవకాశం ఉంటుంది. ఆ లక్షణాలన్నీ కూడా మీలో పుష్కలంగా ఉన్నాయని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను. అందువల్ల మన యీ సభను మొత్తం దేశంలోనే ఉత్కృష్టమైనదని నిరూపించ గలరనే విశ్వాసం నాకు పూర్తిగా ఉంది. మరొక విషయం ఏమిటంటే, బయటప్రజలు ఉన్నారు; చాలా మంది అట్టడుగున ఉన్నారు; ఇన్నోసెన్సుతో ఉన్నారు. ఎగ్రికల్చర్ లేబరర్స్‌గా, పూర్ పీజెంట్రీగా, హాండ్ లూమ్ వీవర్స్‌గా ఇటువంటి వారు ఉన్నారు. వారికి సంబంధించిన సమస్యలు సభా ముఖమునకు వచ్చినప్పుడు చర్చించడానికి అవకాశం కల్పించే డిస్క్రిషన్ కూడా మీకు ఉంటుంది. తమకు సర్వాధికారాలు, సభను మెయిన్‌టెన్ చేసే అధికారాలు తమ చేతిలో ఉన్నాయి. అటువంటి సందర్భంలో తమరు ప్రత్యేకించి శ్రద్ధ

వహించి అందరికీ న్యాయం సభ ద్వారా కల్పిస్తారని ఆశిస్తున్నాను. అయితే, యీ సభను ఉత్కృష్టంగా నిర్వహించడంలో మీరు చాలా సమర్థులైనవారని పూర్తిగా నమ్ముతున్నాను. ట్రెజరీ బెంచెస్‌లో ఉన్నవారికి అనేక అవకాశాలున్నాయి; సమాధానాలు చెప్పడానికి ఆఫీసర్స్ ఉన్నారు. విధానాలు రూపొందించడంలో, ప్రజలకు సంబంధించిన విషయాల్లో సూచనలు చేయడానికి ప్రతిపక్షాలకు అవకాశాలు ఉండాలి-తప్పదు. ఆ అవకాశాలు మీరు కల్పించవలసిన అవసరం ఉంది. ప్రతిపక్షాలు చర్చలో పాల్గొని సమగ్రమైన సూచనలు ఇవ్వడానికి మీరు అవకాశం కల్పించడానికి తోడ్పడగలరని నేను ఆశిస్తున్నాను, మీకు మరొకసారి హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

10-20 ఉ. Sri K. Vidyadhara Rao (Chintalapudi) :—Speaker, Sir, the very fact that the election to the most respected post of Speaker being unanimous itself goes a long way to show the accepted fact of your abilities and of your articulate way of conducting and upholding the high ideals of Parliamentary democracy. Every body in this august House was so pleased and happy when the Leader of the House aired his opinion about your choice as Speaker. Sir, I have a very pleasant experinence and I would like to express it in this House. I feel very lucky to be groomed by you as a Legislator. My very first experience as a Legislator in 1983 was under your leadership. I still recall those days when you were the Leader of the Independent Party and I was the deputy leader. You never hesitated to come forward and encourage us to take the opportunity to express our views in the House. The first year under your able guidance and my patience to observe as an apprentice the procedures of Parliamentary democracy in this House itself went a long way in my active participation in the consequent six years as a Legislator. Not only that, our experience in the past House we could clearly observe that you were much high. heads and heels, above every principle. You never cared to let party affiliations to come in your way to preserve Parliamentary democracy. We could see in many a heated debate when we found the Oppposition benches trying to be a little bit aggressive in expressing their views, you came forward and tried to specify them and upholding the podium and Speaker's post. In your capacity as leader of the Independent front in those turbulent days when the very fact of democracy being at a stake in the State of Andhra Pradesh you very openly and vehemently came out for the sake of principle irrespective of party affiliations in your high ideals of upholding democracy. We could observe that your participation in the House, that itself is an example to all the Legislators. All the Legislators who had an opportunity to be associated with you clearly have a clear idea of what the role of a Legislator is and what is the real opposition Legislator is. We have also the ideals of late Amarnath Reddy

before us. It was a wonderful experience to see him participating in the House. Whenever he rose in the chair, it was a mastery for all the new comers to know how clearly he could express his ideals. I assure you that with this experience, our party as my Telugu Desam Legislature Party leader has clearly stated, we would play the role of constructive opposition. We also have an idea of how the opposition behaved. But I assure you that though some of us are sitting in the Opposition. benches, especially in T.D.P. for the first time playing the role of Opposition, we would only observe the role played by you, Sir and late Sri Amarnath Reddy though we had the bitter experience in the previous House, and not those unfortunate movements which many of our members in the Treasury Benches. Already they tried to exhibit themselves. We assure you that we would limit to be constructive opposition. Not only that, suddenly. all of a sudden one of our Ministers overnight seemed to have observed the norms of parliamentary democracy. I only hope that this parliamentary democracy will be upheld and not just mentioning in this House. With this, I thank you very much for giving me this opportunity.

Once again, I assure you of the Telugu Desam Legislature Party's cooperation. Since I am younger in age, I only wish that you willl be the torch-bearer of the people of Andhra Pradesh and you will be successful on many a forums, both national and abroad-wherever you go to participate in connection with the parliamentary affairs. Thank you.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :—అధ్యక్షా, 'once a Speaker is the Speaker for life time.' శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు, శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు, శ్రీ పిడతల రంగారెడ్డిగారు తదితరులు నెలకొల్పిన ప్రెసిడెన్స్ ఏమి అయితే ఉన్నాయో, అలాంటి ప్రెసిడెన్స్‌ను మీరు నెలకొల్పుతారని, అందుకు సమగ్రమైన వ్యక్తి తమరని చెప్పడానికి గల కారణం ఏమిటంటే, గత 22 సంవత్సరాలపైబడి శాసనసభలో నాకు ఉండే పరిచయం పురస్కరించుకొని చెప్పగలను. మీరు ఎప్పుడైనా యీ హౌసులో ఒక టెన్స్ సిచ్యుయేషన్ వచ్చినప్పుడు దాన్ని with all mature wisdom and legal acumen........ చేస్తుండేవారు. ఈనాడు తమరు కూర్చున్నటువంటి స్థానం మహోన్నతమైనది. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు, శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు, శ్రీ పిడతల రంగారెడ్డిగారు, అలాగే శ్రీ నాయణరావుగారు వారంతా నిర్వహించిన విధంగా తమరు కూడా ఆ విధంగా చేయడానికి భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరుకుంటూ రెండు పాయింట్సు మాత్రం యీ ఫెలిసిటేషన్ ఫంక్షన్‌పై మాట్లాడతాను. గత 15 సంవత్సరాలుగా నాకు ఉన్న అనుభవాన్ని పురస్కరించుకొని నేను గ్రహించిన విషయం ఏమిటంటే, సాధారణంగా మంత్రులు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం 'లేదు, కాదు, ఉత్పన్నం కాదు' అనడం జరుగుతున్నది. ఈ విధంగా సమాధానాలు ఇవ్వడంవల్ల ఏ విధంగా

ఉపయోగకరంగా లేదు. నిజంగా ఆన్సర్ చేయడానికి మనస్సు పెట్టకుండా సమాధానాలు ఇవ్వడం జరుగుతోంది. అనేకసార్లు సభ్యులు నిరుత్సాహ పడ్డారు. ఆ రకమైన పరిస్థితి ఏర్పడకుండా చూడాలి. కేవలం 'కట్టె, కొట్టె, తెచ్చె' అనే విధంగా సమాధానాలు ఉండకూడదు. చక్కగా ఎలాబరేట్‌గా ఆన్సర్ ఆఫీసర్స్ నుంచి తీసుకుని సరిగ్గా హౌసులో చెప్పాలి. సభ్యులయొక్క హక్కులను మీరు కాపాడవలసిన అవసరంఉంది. అలాగే, ఇంకో విషయం మనవి చేస్తున్నాను. ఈ శాసన సభాసభ్యునికి ఉండవలసిన గౌరవప్రతిపత్తులు ముఖ్యంగా వేరియస్ డిపార్టుమెంట్స్‌లలోగల ఉద్యోగస్తులలో– జిల్లాలలో వారికి ఇవ్వవలసిన ప్రత్యేక బాధ్యత ఇవన్నీ కూడా క్షీణించినట్లుగా కనిపిస్తున్నది. దానికి అనేకమైన కారణాలు ఉండవచ్చు. ఏది ఏమైనా కూడా తమరు అధ్యక్షస్థానంలో వచ్చిన తరువాత you are the chief custodian of our rights and privileges and we being the representatives of the tax-payers, you have to keep the dignity and decorum of the Legislators. దయచేసి ఆ విధంగా మీరు తగు సూచనలు ఆఫీసర్స్‌కు ఇవ్వాలని ఎప్పుడైనాసరే శాసనసభ్యుడు ఆఫీసర్స్ వద్దకువస్తే వారికి సరైన గౌరవం ఇవ్వడమే కాకుండా వారు ఇచ్చే పనిని ఏ విధంగా కూడా కాలయాపన చేయకుండా ఆఫీసర్స్ చేసే విధంగా కూడా ఇన్‌స్ట్రక్షన్స్– ఆర్డర్స్ ఇవ్వడానికి తమరు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. భగవంతుడు తమకు సరైన శక్తిని, ఆరోగ్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను.

10-30 గం. ఉదయం

శ్రీమతి కె. ప్రతిభాభారతి (ఎచ్చెర్ల) :—అధ్యక్షా, 9వ శాసన సభకు ఏకగ్రీవంగా స్పీకర్‌గా ఎన్నికైనందుకు తమకు నా తరఫున, మా పార్టీ తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను. తమరు స్వాతంత్ర్య సమరయోధులు, సీనియర్ పార్లమెంటేరియన్. 1962 లో సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తమరు శాసన సభ్యులుగా మొట్టమొదటిసారిగా వచ్చారు. ఆ తరువాత ఫైవ్ టరమ్స్ శాసన సభ్యులుగా తమరు అధికార పార్టీలోను, ప్రతిపక్ష సభ్యునిగాను కూడా ఉన్నారు. 17 సంవత్సరాలు ఎక్స్‌పీరియన్స్ కలిగిన తమరు ఈ విధంగా ఉండాలని చెప్పవలసిన అవసరం లేదు కాని తమరు శాసన సభ్యులుగా ప్రతిపక్షములో ఉండేటప్పుడు నాటి స్పీకర్‌కు అపోజిషన్ వారితో తమరు సానుభూతితో ఉండాలని, ధర్మబద్ధంగా ఉండాలని ఎప్పుడూ కూడా చెపుతూ ఉండేవారు. తమరు ఈ రోజు స్పీకర్‌గా ఎన్నికయ్యారు. తమరు చాలా సీనియర్ సభ్యులు. అంతేకాకుండా, మాకు ఎప్పుడూ కూడా ఎంతో మంచి సలహాలు చెపుతూ ఉండేవారు. అటువంటి తమరు ఈరోజు స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భముగా నాడు స్పీకర్‌గారికి తమరు ఇచ్చిన సలహాలు సూచనలను నేడు ఆచరణలో పెడతారని నేను భావిస్తూ, ధర్మబద్ధంగా, న్యాయబద్ధంగా ఉండాలని, తమరు న్యాయశాస్త్రకోవిదులు కూడా కాబట్టి తమరు ఆదర్శవంతమైన స్పీకర్‌గా ఉంటారని చెపుతూ ఈ సందర్భముగా తమకు మరోసారి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు) :—అధ్యక్షా, మీరు ఈ స్థానాన్ని అలంకరించడం మా అందరికి గౌరవ కారణమే కాదు, ముఖ్యంగా, అందరి

నాయకుల ఐక్యత తోటి మీరు ఈ స్థానాన్ని అలంకరించినందువల్ల ఈ సభ తనను తాను గౌరవించుకోవడముగా నేను భావిస్తున్నాను. ముఖ్యంగా మీకు అభినందనలు తెలియజేయడమే కాదు, పెద్దలు కాశేశ్వరరావుగారులాంటి మహోనుభావులు అలంకరించిన ఈ స్థానాన్ని మీరు ఈ రోజున అలంకరించిన సందర్భముగా ఆ విలువలను మీరు ఈ రోజున తిరిగి పునరుద్ధరించవలసిన అవసరం ఉందని మాత్రం నేను మీకు మనవి చేసుకుంటున్నాను. మేము గత ఏడు సంవత్సరాలు బయట ఉన్నా కూడా ఈ దేశములో జరుగుతున్న సంఘటనలు శాసన సభలు, పార్లమెంటు—వాటి స్థానాలను ప్రజల దృష్టి ద్వారా ఒకసారి మనం మననం చేసుకుంటే ఇక్కడ ఉన్న సభ్యులు కాని, నాయకులు కాని తిరిగి తమలో తాము ఒకసారి సమీక్ష చేసుకోవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. ఒక ప్రక్క ప్రజలు ప్రజాస్వామ్యం మీద నమ్మకం పెట్టి మనందరిని ఇంత గౌరవ స్థానాలకు వారి సమస్యల మీద ఇక్కడికి పంపిస్తూ ఉంటే వాటికి అనుగుణంగా ప్రవర్తిస్తున్నామా, లేదా అని మనము చూసుకోవలసిన అవసరం ఏర్పడింది. ముఖ్యంగా ఒక విషయం మాత్రం మనవి చేస్తున్నాను. ఈ రోజున మీరు ఎన్నికైన సందర్భముగా ఒక మంచి వాతావరణం ఈ సభలో ఉంది. ఈ వాతావరణం మళ్ళీ రేపు ఉంటుందని, కొద్ది రోజుల తరువాత ఇట్లా ఉంటుందని నేను అనుకోను. గతములో కూడా అట్లా లేదు కాబట్టి ఈ వాతావరణం మళ్ళీ కొనసాగడం కోసం తమరు ఈ రోజున మా నాయకుని ద్వారా, ప్రతిపక్ష నాయకుల ద్వారా కొన్ని నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉందని మీకు గుర్తు చేస్తున్నాను. గతములో అనేక సందర్భాలలో వారికి ఇచ్చినటువంటి ప్రాతినిధ్య స్థానాన్ని దాటి, అధ్యక్షులు ఉన్నటువంటి 'పోడియం' దాకా రావడం, అక్కడికి వస్తే తప్ప మాకు ప్రజలలో, పత్రికలలో విలువ రాదేమోనని మనము ప్రాకులాడడం జరిగింది. ఇది పార్లమెంటు దగ్గర నుంచి శాసన సభల వరకు అన్ని రాష్ట్రాలలో కూడా ఈ రకంగా జరుగుతూ వస్తున్నది. దీనిని మనము అంచనా వేసుకోవలసిన అవసరం ఏర్పడింది. ఒక ప్రక్క ప్రపంచములో ప్రజాస్వామ్యం కోసం లక్షలాది మంది యువకులు స్వేచ్ఛ కోసం మరణిస్తూ ఉంటే ఈ రోజున ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన మనము కొన్ని కఠోరమైనటువంటి నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉంది. మా నాయకుని ద్వారా, ప్రతిపక్షాల నాయకుల ద్వారా ఒక కఠినమైన నిర్ణయాన్ని చేసి వారి వారి పార్టీలతో చెప్పవలసిన అవసరం ఉందని మీకు మనవి చేస్తున్నాము. ఎంత ఉద్రేకపడ్డా, ఎంత ఉద్రేకమైన సమస్యలు వచ్చినా కూడా, ఎవరూ కూడా వారి స్థానాన్ని దాటి ఒక్క అంగుళం కూడా బయటకు రాకూడదని మీరు తెలియజేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాము. మా అందరికీ ఉద్రేకాలు వస్తే రావచ్చును కాని, ఆ స్థానాలలో ఉండి మాట్లాడడానికి ఇంకా గట్టిగా మాట్లాడడానికి అవకాశాలు ఉన్నాయి కాని అధ్యక్ష స్థానాన్ని అగౌరవపరచడం, ఆ స్థానం దగ్గరకు వచ్చి గొడవ చేయడం కాని, ఇట్లాంటి విషయాలలో మీరు ఈరోజున ఈ మంచి వాతావరణంలో వారివారి నాయకుల ద్వారా మాట్లాడుకొని వారికి చెప్పేటటువంటి అవకాశాన్ని ఈరోజున సాధించుకుంటే నిజమైనటువంటి యునానిమస్ ఎలక్షన్‌గా దీనిని తీసుకొని మీకు నిజముగా

సహాకరిస్తామని చెప్పిన దానికి విలువ ఉంటుందని నేను ఆశిస్తున్నాను. మనం అయిదు సంవత్సరాలు కొనసాగవలసిన సందర్భములో ఉద్రేకాలకు తావు ఉన్నా, లేకపోయినా, పెద్దలు చాలా మంది ప్రత్యేకంగా మాకు ఎక్కువ సమయాన్ని కేటాయించమని అడిగిన సందర్భముగా, నాకు కూడా ఈ సభలో ఇదివరకు అనుభవం ఉంది కాబట్టి నేను మనవి చేస్తున్నాను. ఎవరి మీద ప్రత్యేకమైన ప్రేమ, అనురాగం చూపించకుండా అందరి మీద సమానమైన ప్రేమ, అనురాగం చూపించాలని, మీకు ఆయురారోగ్యములు కలగాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను, జై హింద్.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :— అధ్యక్షా, ఈ ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి, మా అన్ని పార్టీలకు కూడా మీ ఏకగ్రీవ ఎన్నిక ఆనందదాయకం. ఇది సత్‌సాంప్రదాయం కూడా. ఎందుకంటే మీ నుండి గత 10 సంవత్సరాలుగా నేను కూడా ఒక సభ్యుడిగా ఉంటూ మా అనుభవాలను అప్పుడప్పుడు స్వపక్షం, ప్రతిపక్షం ఒకరినొకరు పెట్టుకొనేటటువంటి ఇబ్బందులకు మీరు ఏ విధంగా స్పందించారో, ఆ స్పందన తీరును చూస్తే, అదే కాకుండా అన్ని రాజకీయ పార్టీలతో, మీరు సుపరిచితులుగా అందరి నాయకులతో, అన్ని పార్టీలతో, వారి వారి సిద్ధాంతాలతో ప్రజలను ఏ విధంగా సమన్వయం చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎలా తోడ్పడాలో అన్ని విధాల కూడా కూలంకషంగా తెలిసిన వారు కాబట్టి అన్ని అనుభవాలు ఉన్నటువంటి వారుగా కడుపు నిండుగా కన్నటువంటి తల్లికి పురిటి నొప్పుల గురించి చెప్పవలసిన అవసరం మాకు లేదు. ఎందుకంటే ప్రాక్టికల్‌గా ఉన్న ప్రజాసమస్యలను అవగాహన చేసుకున్న వారుగా చెప్పవలసిన అవసరం లేదు కాని ఆయా సందర్భాలలో ఇది తొలి సమావేశముగా మా ఇబ్బందులు, రేపు వచ్చే పరిస్థితుల గురించి కుదుపూడి ప్రభాకరరావు గారు చెప్పారు. క్వశ్చన్స్‌కి వచ్చేటటువంటి ఆన్సర్స్, దానివల్ల వచ్చేటటువంటి ఎమోషన్స్—ఇవన్నీ అప్పుడప్పుడు ఉదయించకుండా చేయడానికి ఖచ్చితమైన ఆన్సర్స్ ఇచ్చే అవకాశాన్ని, సావధానాన్ని కలిగించడములో మంత్రులను, ఎమ్.ఎల్.ఏ. లను సమన్వయం చేయడములో ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పడేటటువంటి పద్ధతులు మీరు ఉపక్రమిస్తారని, మీకు ప్రజలు తప్ప ఇక్కడి పార్టీల ప్రమేయం ఏమీ లేదని, ప్రజా సమస్యల విషయం మీరు బాగా ఎరిగిన వారు కాబట్టి నేను వేరుగా చెప్పనక్కర లేదు. కాని ఒకానొక సందర్భములో వనరులు ఉంటే ఆ వనరులు ఉపయోగించకుండా పోయి ప్రజానీకానికి నిరుపయోగంగావించబడిన సందర్భములో ఏ పార్టీవారయినా ఆ విషయాన్ని లేవనెత్తినప్పుడు ఆ వనరులను బయటకు లాగి ప్రజలకు ఉపయోగపడే దాని కొరకు మీరు ఆయా ఒత్తిడికి తట్టుకోకుండా ఏది ఏమైనప్పటికి నిష్కల్మషంగా మీరు తప్పకుండా ఆ వనరులు బయటకు లాగడములో ప్రయత్నం చేస్తారని, అదే విధంగా ప్రజా డబ్బు దుర్వినియోగం అయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ప్రజాస్వామ్యంలో అవినీతి, అక్రమ కార్యక్రమాలు సాగుతున్నాయి. వాటిని అన్నిటిని మీ ద్వారా కొంచెము ఫుల్‌స్టాపు పెట్టడానికి, అరికట్టడానికి వాటిని ఏ పక్షం తీసుకువచ్చినా — కాంగ్రెస్ పార్టీ గాని, తెలుగుదేశం పార్టీ గానీ, కమ్యూనిస్టు పార్టీలుగాని—ఎవరు తెచ్చినా వారికి సంపూర్ణ అవకాశం కలిగించాలి.

అవకాశం కలిగించడమే కాదు, పరిష్కారాన్ని కూడా మీ వైపు నుంచి తీసుకొనేటటువంటి అవకాశాన్ని కలిగిస్తే తప్ప లేకపోతే ఇది ఇంకా ఎక్కువయ్యే ప్రమాదం వస్తుంది కనుక ఇకముందు ప్రజా సమస్యలు పరిష్కారం చేయడానికి అవసరం అనుకొంటే కొత్త చట్టాన్ని రూపొందించాలి. పేదలకు, కూలీలకు, రైతులకు—మొత్తం యావత్ ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడే 10-40 గం. అన్నదాతలకు న్యాయం కలిగించే పద్ధతిలో చట్టాలు చేయడంలో వెనుకాడరాదు. ఉదయం నిరుద్యోగ సమస్య ఉంది. ఈ సమస్య మమ్మల్ని వెంటాడుతోంది. ప్రజానీకము, యువకులు మమ్మల్ని నెడుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం మీ ద్వారా ప్రభుత్వంపై వత్తిడి తెచ్చే అవకాశం అధికంగా ఉంటుంది. దీనిని పరిష్కారం చేయాలి. అట్లాగే ప్రధానంగా భూసమస్య పెండింగులో ఉంది. పరిష్కారం కాకుండా ఉంది. సమస్య పరిష్కారం కాకుండా కాలయాపన జరుగుతోంది. అట్లా కాకుండా అతిత్వరగా మీ అధ్యక్షతన నిర్వహించవలసిన బాధ్యత ఉంది. దీనిని చేపడతారని ఆశిస్తున్నాను. ఎస్. సి., ఎస్. టి., బి. సి. ల సమస్యలు పెండింగులో ఉండి, మీ ముందుకు వలయంగా, తోరణంగా, హారంగా ఉంటాయి కనుక వాటి పరిష్కారం విషయంలో తోడ్పడతారని ఆశిస్తూ, మరొకసారి తమరికి శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

శ్రీ ఎం. రామిరెడ్డి (తిరుపతి):— అధ్యక్షా, అన్ని పార్టీల వారు ఏకగ్రీవంగా మిమ్ములను అధ్యక్షులుగా ఎన్నిక చేయడం చాలా సంతోషదాయకం. మిమ్ములను ఎన్నిక చేయడ మన ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు చాలా అభినందనీయులు. గత 7 సంవత్సరాలుగా ఆ స్థానానికి విలువ ఇచ్చామే x x x ఈ రోజున మీ వల్ల ఆ స్థానానికి విలువ వస్తుందని నా వ్యక్తిగత అభిప్రాయం. మామూలుగా స్పీకరుగా వచ్చే వారు న్యాయవాదులై ఉంటున్నారు. కానీ న్యాయవాదులు ఏలా ఉండాలో ఆ స్థానంలో కూర్చుండేవారు కూడా అట్లా ఉన్నారు. వారి పార్టీ వారు—కోర్టులో తప్పుపనులు చేసి వచ్చినా ఎట్లా సమర్ధిస్తారో అదే విధంగా ఆ స్థానంలో కూర్చుని గత ప్రభుత్వంలో సమర్ధించారు. మీరు ఇప్పుడు న్యాయవాది కాదు.

(ఇంటరప్షన్స్)

న్యాయమూర్తులు. తప్పకుండా న్యాయం చేస్తారని మాకు ఉంది. విద్యాసాగర రావుగారు, నర్సారెడ్డిగారు చెప్పినట్లుగా......

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :—అధ్యక్షా, గత 7 సంవత్సరాలుగా ఆ స్థానానికి గౌరవం ఇచ్చామే x x x అన్నారు. ఈ మాట రికార్డు నుండి తొలగించాలి.

Mr. Speaker:—Do not go into controversies. You have got ample time to criticise or appreciate the Governor's address. Now, please confine to plesantaries and complimentaries. You represent

*** Expunged as ordered by the chair ..

the constituency of Lord Venkateswara. Regarding expunge of certain words I will look into that.

శ్రీ ఎం. రామిరెడ్డి :— అధ్యక్షా, మీరుకూడా మాతో పాటు శాసన సభ్యులుగా ఉన్నారు. మా బాధలు ఎవరూ పట్టించు కోలేదు.

( ఇంటరప్షన్స్ )

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :— రికార్డు నుండి ఆ మాట తొలగించాలి.

Mr. Speaker :—I will take care of it. Mr. Rami Reddy is a disciplined legislator.

శ్రీ కె. విద్యాధర రావు :— ఎక్స్‌పంజ్ చేయండి.

( ఇంటరప్షన్స్ )

శ్రీ ఎం. రామిరెడ్డి:— అధ్యక్షా, నా మాటలలో ఏదయినా తప్పు ఉంటే తీసేయండి. మీరు ఎక్స్‌పంజ్ చేయవచ్చును.

Mr. Speaker:—His intention is good. I will look into that.

శ్రీ ఎం. రామిరెడ్డి :— ఇంతకు ముందు విద్యాసాగరరావుగారు, నర్సిరెడ్డిగారు చెప్పారు...

Mr. Speaker:— Rami Reddy, confine to the subject.

శ్రీ ఎం. రామిరెడ్డి:— గత ప్రభుత్వం—తప్పుడు పనులు చేసి ప్రభుత్వానికి రావాలని అన్నారు. సంతోషం. గత ప్రభుత్వం మంచి పనులు చేస్తే శ్లాఘించవలసిన బాధ్యత మీ పైన, అందరి పైనా ఉంది. దీనిని వారు కూడా సమర్థిస్తున్నారు. సంతోషం. మీ ద్వారా మాజీ ముఖ్యమంత్రిగారికి నా రిక్వెస్ట్. బాగారెడ్డిగారు ఇప్పుడు పార్లమెంట్ మెంబర్ అయినారు. ఆయన అజాత శత్రువని, ధర్మరాజు అని మీరే అనేవారు x x x .

(ఇంటరప్షన్స్)

(ఈదశలో శ్రీ చంద్రబాబునాయుడుగారు, శ్రీ విద్యాధర రావు గారు, శ్రీమతి ప్రతిభాభారతి గారు ఇంకా ఇతర ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం చెబుతూ, ఆ మాటలను రికార్డు నుంచి తొలగించాలని కోరారు)

Mr Speaker:— I have agreed to expunge. I request the Hon'ble Members to confine to the subject. I once again remind the Hon'ble Members that you have got ample time to criticise or appreciate on the Governors addess. ఆ మాట రికార్డు నుంచి తీసివేయబడింది. దయచేసి కూర్చోండి, గవర్నరుగారి అడ్రస్ మీద అభిప్రాయాలు చెప్పేటప్పుడు చెబితే బాగుంటుంది. జనరల్ డిస్కషన్‌కి చాలా రోజుల సమయం ఉంది. మాట్లాడే వారు క్లుప్తంగా మాట్లాడండి.

---

x x x Expunged as ordered by the chair.

రామిరెడ్డిగారూ, ఆశీర్వచనాలు ఇవ్వండి. సభకు అభినందనలు తెలియచేయండి. అది అన్నందుకు ఈ సారి అడ్డాలు తెస్తారని ఆశిస్తున్నాను. తరువాత శ్రీ ఎన్ జనార్ధనరెడ్డి, మినిష్టర్ ఫర్ అగ్రికల్చర్.

వ్యవసాయ శాఖా మంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):— అధ్యక్షా, మిమ్మల్ని అభినందిస్తూ, సభలో మన నాయకుడు చెప్పింది యదార్థం. మేము మాట్లాడే అవసరం లేదు. పొగడ్తలు మీకు ఇష్టం లేవు. ముఖస్తుతి నాకు ఇష్టం లేదు, నేను కానీ, మిత్రులు కానీ చెప్పిన వాటిలో పొగడ్తలుంటే మీరు ఆ స్థాయికి ఎదగడానికి ప్రయత్నించండి. ఆ స్థాయి ఉంటే కొనసాగించండి. ఈ సభ ఆంధ్రప్రదేశ్ ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబిస్తుంది. నిజమే. ఈ సభలో ఎవరు అధ్యక్షస్థానాన్ని ఆక్రమించాలని అనుకున్నప్పుడు అయాచితంగా మీ పేరు వచ్చిందని విద్యాసాగరరావుగారు చెప్పినదానిలో అతిశయోక్తి లేదు. కనుక ఈ రోజు ఆ స్థానాన్ని మీరు ప్రజాభిప్రాయం మేరకు అధిష్టించారని చెప్పడం నా అభిమతము. మీకు ఆ స్థాయి ఉంది. విజ్ఞత ఉంది. ఉదాత్తం ఉంది. అనుభవం ఉంది. విజ్ఞానం ఉంది. హుందాతనం ఉంది. కనుక మీరు విజయవంతులైన సభాపతి కాగలరని అనడంలో సందేహం లేదు. మా వంతు సహకారం ఉంటుందని మా నాయకులు చెప్పారు. అందరు నాయకులు కూడా సహకారం ఉంటుందని అన్నారు. నా మాటలో చెప్పాలంటే మీకు వేచి ఉండేట్లు కనిపించడం లేదు. కానీ భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూడాలి. ఏదయినా మీరు గతంలో మధ్యవర్తిత్వం జరిపి చక్కటి న్యాయవాదిగా నిరూపించుకున్నారు. న్యాయవాద వృత్తి వదలి ఇప్పుడు న్యాయమూర్తిగా పాత్ర వహించాలి. అది ముఖ్యం. గతంలో నర్సిరెడ్డిగారు ప్రతిపక్షంలో కౌన్సిల్‌లో ఉన్నారు. వారు ఇపుడు ఒక మాట చెబితే ఆశ్చర్యం వేసింది. గత ప్రభుత్వాలు కొన్ని విషయములు ఈ సభ ద్వారా ప్రజలకు అందించవలసిన విషయంలో తొక్కిపట్టారనే అభిప్రాయం వ్యక్తం చేసినప్పుడు ప్రజాస్వామ్యంలో ఇటువంటి సభలద్వారా ఏట్లా సాధ్యమో నాకు అర్థం కాలేదు. కానీ అటువంటివి ఉంటే ప్రజలకు విప్పి చెప్పడంలో సహకరించాలి. అధ్యక్ష స్థానాన్ని ఆక్రమించిన వారంతా దాదాపుగా న్యాయవాదులే. శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నుంచి శ్రీ జి. నారాయణరావు వరకు — శ్రీ పిడతల రంగారెడ్డి గారు శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావు గారు తప్ప అంతా న్యాయవాదులే. కానీ న్యాయవాదులుగానే కాకుండా న్యాయాన్ని పరిరక్షించే పెద్దలుగా, ఆ స్థానానికి మీరు హుందాతనం తెస్తారని, అందుకు మా సహకారం ఉటుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):— అధ్యక్షా, మీకు అభినందనలు తెలియచేయడం నా తొలి ఉపన్యాసం కావడం చాలా సంతోషం. మీరు అన్ని ప్రతిపక్షాల అభిమానాన్ని చూరగొని, అధికార, ప్రతిపక్ష పార్టీలు ఏకగ్రీవంగా ఈ ఉన్నత స్థానానికి ఎంపిక చేసినందుకు నా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నత స్థానంలో గల మీరు గౌరవ సభ్యులు ఈ సభను రాష్ట్రం నలుమూలలా గల ప్రజలు

చూస్తున్నారనేది గమనించాలని ముఖ్యంగా మనవి చేస్తున్నాను. అధికార పక్ష సభ్యులకు నేను ముఖ్యంగా మనవి చేస్తున్నాను. కవ్వింపు చర్యలకు పాల్పడరాదని మీ ద్వారా మనవి చేస్తున్నాను. సహనం వారికి అవసరం. ఓర్పు వారికి అవసరం. ప్రతిపక్ష సభ్యులు మీ ద్వారా ఎన్నో విషయాలు రాబట్టాలని ప్రయత్నిస్తారు. ప్రశ్నలు, కాల్ అటెన్షన్స్, షార్ట్ డిస్కషన్స్, అడ్జర్న్‌మెంట్ మోషన్స్ రూపంగా మేము ప్రభుత్వంలో గల విషయాలు రాబట్టడానికి ప్రయత్నిస్తాము. ఈ ప్రయత్నానికి మీరు తప్పకుండా సహకరించాలి. పార్లమెంటరీ ప్రొసీజర్‌కి, అసెంబ్లీ ప్రొసీజర్‌కి అక్కడక్కడా కొంత తేడా ఉంది. తమరు న్యాయమూర్తులు. పంచాయతీరాజ్ ప్రెసిడెంటు నుంచి మొదలుకుని అయిదు సార్లు శాసన సభ్యులుగా ఉన్నారు. కొన్ని అక్కడ గల పద్ధతులు ఇక్కడ కూడా ప్రవేశ పెడితే బాగుంటుంది. ముఖ్యంగా క్వశ్చన్‌కి సంబంధించి స్టార్డ్ క్వశ్చన్స్, అన్‌స్టార్డ్ క్వశ్చన్స్ ఇక్కడ సభాపతిగారి అనుమతి ఉంటే తప్ప వచ్చే అవకాశం లేదు. కానీ పార్లమెంటులో సభ్యులు ఇచ్చిన ప్రశ్నలు బ్యాలెట్‌లో రాకపోతే రిటెన్ ఆన్సర్‌గా వచ్చే అవకాశం ఉంది. సభ్యులు సమాచారం కావాలని వేసిన ప్రశ్నకు తప్పకుండా సమాధానం పొందే హక్కు కల్పిస్తారని, కొత్త పంథాలో వ్యవహరిస్తారని మనవిచేస్తున్నాను. ప్రయివేటు మెంబర్స్ బిజినెస్, బిల్స్, రిజల్యూషన్స్ ఏవి ఇచ్చినా బ్యాలెట్ ప్రొసీజర్ ఉంటే మంచిది. పార్లమెంటులో ఇచ్చిన ప్రశ్న సభ్యుడు ఫలానా రోజు, ఫలానా సమయంలో రావాలి అంటే, సభలో అదే సమయంలో తప్పకుండా వచ్చే ప్రొసీజర్ ఉంది. ఇక్కడ కూడా అదే ప్రొసీజర్‌ను ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను. మీ నాయకత్వంలో రూల్స్, రెగ్యులేషన్స్‌లో అవసరమైన మార్పులను తెస్తారని ఆశిస్తూ, సరైన రీతిలో ప్రతిపక్ష సభ్యులకు అవకాశం కల్పించి, అవసరమైన సమయంలో ప్రతిపక్ష సభ్యులను ఆదుకుంటారని ఆశిస్తు-
10–50 గం. ఉదయం న్నాను. అలాంటి పరిస్థితిలో మీరు న్యాయ నిర్ణేతలుగా ఉంటూ మాకు న్యాయం జరిగేట్లుగా చూడాలనీ, మాలో ఉన్నటువంటి అభిప్రాయాలను వెలిబుచ్చే అవకాశం కల్పించే విధంగా మీరు ఉంటారని ఆశిస్తున్నాను. ఉన్నత ప్రమాణాలు పార్లమెంటరీ వ్యవస్థను కాపాడడానికి ఇక్కడ ఉన్నటువంటి ప్రతిపక్ష సభ్యులతోబాటు పాలక సభ్యులు కూడా సహకరించాలని మీ ద్వారా వారిని కోరుతూ మరొకసారి మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భగవంతుడు మీకు ఆయురారోగ్యాలనూ, భోగభాగ్యాలను కలుగజేయాలని కోరుతున్నాను. ఈ సభను మీరు సక్రమంగా నిర్వహించడానికి మా ప్రతిపక్ష నాయకులు హామీ ఇచ్చినట్లుగా మా సహకారం తప్పని సరిగా ఉంటుందని మరొకసారి చెబుతున్నాను. అదే విధంగా పాలక పక్షం వారికి మనవి చేసేదేమంటే సహనం, ఓర్పు వారికి అవసరం. కవ్వింపు చర్యలకు పాలుపడకుండా ఉండాలనీ, సీనియర్ నాయకులే కవ్వింపు చర్యలకు పాలుపడడం ఈ మొట్టమొదటి సమావేశంలోనే చాలా దురదృష్టం అని మనవి చేస్తున్నాను. డాక్టర్లుగా, యాక్టర్లుగా, లాయర్లుగా సంబోధించారు ఒక సీనియర్ నాయకుడు. ఎన్. టి. రామారావు గారు తెరపైన మాత్రమే

యాక్టరు. కొంతమంది సీనియర్ రాజకీయ నాయకులు నిజ జీవితంలో కూడా యాక్టర్లని తెలుసుకోవలసిన అవసరం ఉంది. కొంతమంది డిఫెక్టర్సున్నారు. కవ్వింపు చర్యలు చేస్తున్నారు. దయచేసి ఓర్పుతో ఉండాలని మీ ద్వారా వారిని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Speaker :—I request the Hon'ble Members to confine to subject and felicitations because a large number of names are there.

శ్రీ సి.హెచ్. వి. హరిరామజోగయ్య (పాలకొల్లు) :—అధ్యక్షా, చాలా సంతోషం కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడైన చెన్నారెడ్డి గారు తమ పేరును ఈ పార్టీ తరపున ఈ అధ్యక్ష స్థానానికి సూచించారని తెలిసినప్పుడు ఈ సభలో ఉన్నటువంటి కాంగ్రెసు పక్ష సభ్యులు మాత్రమే కాకుండా అన్ని పార్టీల సభ్యులు కూడా ఎంతో ఆనందాన్ని వెలిబుచ్చడం జరిగింది. ఈ ఆనందంలో నేను కూడా పాలు పంచుకొన్నాను అని చెప్పడానికి ఏ మాత్రం సందేహించడం లేదు అధ్యక్షా, మీకూ, నాకూ 1972 వ సంవత్సరం నుంచీ కూడా చాలా పరిచయం ఉన్న మాట వాస్తవం. 1972–78 లో మీతోబాటు నేను కూడా ఈసభలో సభ్యుడిగా ఉండడం జరిగింది. ఆ సందర్భంలో మీరూ, నేనూ అగ్రికల్చరల్ యూనివర్సిటీ బోర్డులో సభ్యులుగా సుమారు, 3, 4 సంవత్సరాలు కంటిన్యూ కావడం జరిగింది. అగ్రికల్చరల్ యూనివర్సిటీ బోర్డులో ఏవయినా వివాదాలు వచ్చినప్పుడు మీరు కలుగచేసుకొని మంచి మనిషిగా అవన్నీ కూడా రాజీ చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అవన్నీ కూడా మీరు ఈ రోజు అధ్యక్ష స్థానంలో ఉన్నప్పుడు జ్ఞాపకం చేసుకోక తప్పడం లేదు. ఈ సభలో 1972–78 లోనే కాకుండా 1983 వ సంవత్సరం నుంచీ కూడా మీ పాత్ర మేమంతా కూడా చూసినప్పుడు ఒక రాజీల శాసన సభ్యుడిగా మీరు పేరు పొందడం గమనించాము. ఇకముందు కూడా ఈ సభాధ్యక్షస్థానంలో మీరు అదే విధానాన్ని కొనసాగిస్తూ, స్మూత్‌గా మీరు ఈ సభను నడుపుతారని నాకు నమ్మకం ఉంది. అదే విధంగా ఈ సందర్భంలో నేను మనవిచేసేదేమంటే జనరల్‌గా గతంలో ఉన్నటువంటి స్పీకర్ గారు గానీ, డెప్యూటీ స్పీకర్ గారు కానీ, ప్యానల్‌లో ఉన్న సభ్యులు గానీ అధ్యక్ష స్థానంలో ఉన్నప్పుడు ఎక్కువ ప్రతిపక్షం వైపు చూస్తూ, వారికే ఎక్కువ అవకాశాలు పాలక పక్షాన్ని వారు తక్కువగా చూసిన సందర్భాలున్నాయి. ప్రజాసమస్యలను ఈ సభ దృష్టికి తీసుకురావడానికి ప్రతిపక్ష సభ్యులకు ఎంత అవసరం ఉందో, పాలక పక్ష సభ్యులకు అంతే అవసరం కాబట్టి ఆ వైపున చూడడమే కాకుండా ఎక్కువ మంది సభ్యులకు ఈ వైపు కూడా ఎక్కువగా చూడాలని మనవి చేస్తున్నాను. ఒక విషయం ఈ సందర్భంలో ఈ సభకు చెప్పడంలో తప్పు లేదు. నాకు గానీ, శ్రీనివాసులురెడ్డి గారికి గానీ ప్రాణభిక్ష పెట్టింది మీరేనని మనవి చేస్తున్నాను. మేమిద్దరమూ కూడా ఆ దేవుడికన్నా ముఖ్యంగా మీ ఫోటో మా ఇద్దరి ఇంటిలో పెట్టుకొని పూజించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఆ రోజున మోహన రంగా హత్యానంతరం అమాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తే,

ఆ కేసులను విత్‌డ్రా చేసుకోవలసిందిగా డిమాండు చేస్తూ శ్రీనివాసులు రెడ్డి గారూ, నేనూ అమరణ నిరాహార దీక్ష చేసిన సందర్భంలో ఆ ప్రభుత్వం మమ్ములనే విధంగా హింసించిందో రోజుకు ఒకరిని అరెస్టు చేస్తూ, రోజుకు ఒక పోలీసు స్టేషనుకు తీసుకు వెళ్లి, ఆఖరుకు హాస్పిటలైజ్ చేసి, 15 రోజుల వరకూ ఏ మాత్రం కూడా ఆ ప్రభుత్వం చలించకుండా, శ్రీనివాసులురెడ్డి గారూ, నేనూ ఏ విధంగా పోయినా ఫరవాలేదు అన్న సందర్భంలో ఆ ప్రభుత్వం నడిపితే, మీరు కూడా మధ్యవర్తిత్వం వహించి మా రెప్‌క్యాకి వచ్చి, జానా రెడ్డి గారితోనూ, ఐ. జి. ఇంటిలిజెన్సు తోనూ ప్రభుత్వం తరపున ఆ ప్రభుత్వానికి మాకూ ఆ డిమాండ్స్ కన్సిడర్ చేయడంలో ఆ రోజు మీరు వహించిన పాత్ర ఈ రోజుకు కూడా మర్చిపోలేమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. 15 రోజులయిన తరువాత ఆ నిరాహారదీక్ష నుంచి విరమింప చేసిన ఘనత ఆ రోజు మీకు దక్కింది. నాకూ, శ్రీనివాసులురెడ్డి గారికి మరో జన్మ అన్న విషయం మరిచిపోని విషయంగా మనవిచేస్తూ, రాబోయే కాలంలో కూడా మీరు చక్కగా మీ పాత్ర నిర్వహించాలని ఆ భగవంతుని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం) :— అధ్యక్షా, మొత్తం సభ అంతా కూడా మిమ్ములను ఏకగ్రీవంగా స్పీకర్ గా ఎన్నుకోవడం అభినందించదగ్గ విషయం. ఈ గౌరవం మీకే గాక సభలో ఉండే సభ్యులందరికి ఉంటుంది. అదే విధంగా మీరు ఎన్నో ఉన్నత పదవులు నిర్వహించారు. 5 సార్లు శాసనసభ్యుడిగా ఒక పిరియడ్ లో సమితి అధ్యక్షులుగా కూడా పనిచేసారు. ఒక పార్టీకి కార్యకర్తగా కాకుండా నాయకులుగా కూడా పనిచేయడం జరిగింది. ఇండిపెండెంటు సభ్యులుగా కూడా ఉన్నారు. కొన్ని సందర్భాలలో అపోజిషన్‌లో శాసనసభ్యుడిగానూ పనిచేసిన అదృష్టం మీకు కలిగింది. మీరు గవర్నమెంటు పక్షంలో కూడా కొద్దిరోజులు శాసన సభ్యుడిగా ఉన్నారు. ఈ సందర్భంగా మనం ఆలోచిస్తే మీరు అన్ని పక్షాల నుంచి పని చేసిన అనుభవం ఉంది. అదేవిధంగా గ్రామీణాభివృద్ధి కోసం పనిచేసారు. మంచి లాయరుగా కూడా పనిచేయడం జరిగింది. స్పీకరుకు ఉండవలసిన అర్హతలన్నీ మీకున్నాయి. అధికార పక్షం ఉంది. వారెన్నో అడ్మినిస్ట్రేషన్ పనులు చేస్తుంటారు. వారు చేసిన అవకతవకలు గానీ, వారు చేసిన అన్యాయాలను గానీ ప్రతిఘటించవలసిన బాధ్యత ప్రజాస్వామ్యంలో అపోజిషన్ పైన ఉంది. అధికార పక్షం చేసే పనులన్నీ కూడా ప్రతిపక్షం-ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీ చూడవలసిన బాధ్యత ఎంతో ఉంది. ఈరోజు మాట్లాడుతూ కొంతమంది సభ్యులు చెప్పడం జరిగింది. నేను ఆ కాంట్రవర్సీస్‌లోకి పోవడం లేదు. వారు చెప్పిన చర్యలు చూస్తే ప్రతిపక్షం వారిని అధికారపక్షం వారు రెచ్చగొడుతున్న విషయం అర్థం అవుతుంది. ఫ్లోర్ లీడర్ డా.చెన్నారెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు. మంత్రులు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. వారు చెప్పిన విషయానికి, వారు ప్రవర్తించిన విషయాల తేడాఉంది. మాకు ఒక ఆశఉంది. అక్కడ మీరు ఉన్నారు.
11-00 గం ఇవన్నీ ప్రతిఘటిస్తారని నాకు నమ్మకంఉంది. కొంతమంది సభ్యులు ప్రాణభయం అని
ఉదయం చెప్పడంజరిగింది. ఎప్పుడో జరిగిన విషయాలు ఈ సందర్భంలో చెప్పడం జరిగింది.

కాబోయే రోజులలో శాసనసభ్యులకు ప్రాణభయం కాని, హెరాస్‌మెంట్స్ కానీ జరగకుండా కాపాడవలసిన బాధ్యత మీ పైన వున్నది. ఎన్నికలు జరిగి నెల కూడా కాలేదు. అప్పుడే శాసనసభ్యులను భయపెట్టడం, బెదిరించడం, థ్రెటన్స్, చంపడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇవన్నీ మీకు తెలుస్తున్నాయి.

(ఇంటరప్షన్)

నేను శాసనసభ్యులకు ప్రొటెక్షన్ కావాలని అడుగుతున్నాను.

Mr. Speaker :— Please do not exceed your limits, and confine to belicitations only.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :— శాసనసభ స్పీకరుగా ఎన్నిక అయిన సందర్భంగా శాసన సభ్యులకు వున్న సమస్యలను నేను వారి దృష్టికి తెస్తున్నాను. న్యాయం చేయమని కోరుతున్నాను. ఎందుకంటే ఇప్పుడు మాట్లాడిన మాటలు కూడా చాలా కవ్వింపు చర్యలుగా వున్నాయి. ఇవన్నీ వారు గుర్తు పెట్టుకొని వాటిని ప్రతిఘటించే శక్తి, ఆ ధైర్యం, యుక్తి వున్నది కాబట్టి ఆ విధంగా కాపాడవలసిందిగా కోరుకుంటూ, ఈ సందర్భంగా దేవుడు వారికి మంచి ధైర్యం స్థైర్యం యుక్తి యివ్వవలసిందిగా కోరుకొంటూ, ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం) :— అధ్యక్షా, తమరు తొమ్మిదవ శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు ధన్యవాదాలు తెలియ జేస్తూ దానికి సహకరించిన అన్నిపక్షాలవారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. తమరు ఈ శాసనసభకు అయిదుసార్లు శాసనసభ్యునిగా ఎన్నిక అయినారు. అందులో మీతో రెండుసార్లు నేను శాసనసభ్యునిగా కలిసివున్న మహాభాగ్యం కలిగినందుకు నాకు చాలా ఆనందంగా వున్నది. శాసన సభ్యునిగానే గాకుండా అనేకమైన శాసన సభ కమిటీలలో తమరితో నేను కలిసి వున్నాను. ఆ కమిటీలలో తమరి చాలుకు పట్టుదల, కృషి చూస్తే నాకు చాలా ఆశ్చర్యం వేసింది. తమరు శాసన సభలో ప్రతిపక్ష సభ్యులుగా వుండి ఎన్నో సంఘటనలు జరిగేటప్పుడు, ప్రతి పక్ష సభ్యులు పోడియం దగ్గరకు వెళ్లినప్పుడు, మిగత కార్యక్రమాలు చేసేటప్పుడు తమరు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఎన్నో సమస్యలను రాజీ చేసిన విషయం కూడా మాకు తెలుసు. కాబట్టి ఈ శాసన సభలో తమరు వున్నత సాంప్రదాయాలు నెలకొల్పుతారనే విశ్వాసం మాకు పూర్తిగా వున్నది. తమరు ఈ శాసన సభలో నెలకొల్పిన సాంప్రదాయాలు భారతదేశంలో మిగతా శాసన సభలకు ఆదర్శ ప్రాయంగా వుండాలని, అలాంటి వున్నత విలువలను తమరు కాపాడాలని కోరు తున్నాను. నేను స్వతంత్ర శాసన సభ్యునిగా ఎన్నిక అయినాను. తమరు అధికార పార్టీ శాసన సభ్యుడిగా, ప్రతిపక్ష శాసన సభ్యుడిగా, ఇండిపెండెంట్ శాసన సభ్యులుగా కూడా వ్యవహరించారు. కాబట్టి తమరికి అందరి కష్టసుఖాలు తెలుసు. మాకు బయట వేరే రాజకీయ పార్టీలు లేవు. ప్రజలు ఎన్నో ఆశలతో మమ్ములను ఈ శాసన సభా ప్లాట్‌ఫారమ్‌కు పంపించారు కాబట్టి ఆ ఆశలు వమ్ము

గాకుండా మాకు కూడా సరైన ప్రాధాన్యత ఇచ్చి ఈ శాసన సభలో ప్రజా సమస్యలను ప్రతిబింబించే అవకాశం కల్గిస్తారని ఆశిస్తూ, ఈ సదర్భంగా భగవంతుడు తమరికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు (వరంగల్లు):— అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా స్పీకర్ పదవికి ఎన్నిక అయినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియ జేస్తున్నాను. గత మూడు దశాబ్దాలుగా ఎన్నో కీలకమైన బాధ్యతలలో తమరికి సన్నిహిత సంబంధం వున్నది. కాలమాన పరిస్థితులపై కూడా సునిశితమైన పరిశీలన వున్నది. మారుతున్న రాజకీయాలపై అవగాహన వున్నది. మారుతున్న రాజకీయాలపై తమరితో 20 సంవత్సరాలుగా నాకు సన్నిహిత పరిచయం వున్నది. ఈ 20 సంవత్సరాల రాజకీయాలలో ఎన్నో సందర్భాలలో, ఎన్నో విషయాలలో తమరితో మాట్లాడే అవకాశం కలిగింది. తమరి అభిప్రాయాలు వినే అవకాశం కలిగింది. అందులో ముఖ్యంగా 1969వ సంవత్సరంలో తెలంగాణా ప్రజా సమితి ఉద్యమ కార్యక్రమాలలో తమరితో నెల రోజుల పాటు కారాగారాలలో వుండే అనుభవం వున్నది. ఆ నెల రోజులలో ముఖ్యంగా క్రమశిక్షణ పట్ల కానీ, ఉద్యమాన్ని సరైన మార్గంలో నడపడం పట్ల కానీ, ప్రజా సమస్యలను పరిష్కరించడం పట్ల కానీ కొన్ని, కొన్ని సందర్భాలలో తమరు ఎంత ఆవేదన పడ్డారో, ఎంత ప్రోత్సాహాన్ని వారికి ఇచ్చారో నేను చూసిన అనుభవాన్ని మనవి చేస్తున్నాను. అంతే కాదు, ఈ రోజు తమరు ఈ గురుతరమైన బాధ్యత స్వీకరించిన సందర్భం చాలా కీలకమైనది. అత్యంత క్లిష్టమైన పరిస్థితులలో తమరు ఆసనంపై కూర్చున్నారు, మనం చర్చించే చర్చలు జన జీవనాన్ని స్పందించే విధంగా వున్నాయా అని ఆలోచించినప్పుడు ఆ విషయాలు మరల ఒకసారి జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరం వున్నది. మన చర్చలు జన జీవనాన్ని స్పందించే విధంగానే గాకుండా వారిని తృప్తి పరిచే విధంగా కూడా మన నిర్ణయాలు వుండవలసిన అవసరం వున్నది. దానికి ఈ క్లిష్ట పరిస్థితులలో తమరు గురుతరమైన బాధ్యత వహించాలి. తమరి చర్చాసరళిలో కానీ, నిర్ణయాలలో కానీ రాబోయే కాలానికి కీలకమైన పాత్రలలో నిర్ణయాలు తీసుకొనే సందర్భాలలో కేవలం చట్ట పరిధిలో, నిబంధన పరిధిలోనే గాకుండా వాస్తవాన్ని దృష్టిలో వుంచుకొని కొన్ని మార్గదర్శక సూత్రాలు నిర్ణయించడంలో కానీ, ఈ సభకు స్పందన కలిగించడంలో కానీ, ప్రేరేపణ కలిగించడంలో కానీ ప్రధానమైన పాత్ర వహిస్తారనే విశ్వాసం వున్నది. ఈ సందర్భంగా తమరిని అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి (శ్యాంపేట) :— అధ్యక్షా, తమరు ఎన్నిక కాక ముందే నేను తమరి పేరు సూచించాను. ఎన్నిక అయితే తప్పనిసరిగా అధ్యక్ష పదవి స్వీకరిస్తారనుకొన్నాను. తమరు ఈ వున్నత పదవికి ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు మా పార్టీ నాయకుడిని, మిగతా అపోజిషన్ నాయకులను అభినందిస్తున్నాను. క్రొత్త సభ్యులకు సభలో మాట్లాడడానికి తక్కువ అవకాశం దొరకడం గత అసెంబ్లీ సమావేశాలలోనే నేను చూసాను. షార్ట్ నోటీస్ లే కానీ, ప్రైవేట్ షోర్ లే కానీ, క్వశ్చన్స్ కానీ, కాలింగ్ ఎటెన్షన్స్ కానీ

ప్రతి సభ్యుడు వారి, వారి నియోజక వర్గంలోని సమస్యలను అసెంబ్లీ ఫ్లోరు నుండి తెలుసుకోవాలనే ఉద్దేశ్యం వుంటుంది. అలాంటిది గత సమావేశాల్లో కొంత మంది శాసన సభ్యులకు ఒక్కసారి కూడా మాట్లాడే అవకాశం కలుగలేదు. అందుకొరకు తమరు విచక్షణాసహితంగా క్రొత్త వారికి ఎక్కువగా అవకాశం యిచ్చుకొంటూ ముఖ్యంగా వెనక్కు కూర్చున్న వారి మీద ఆకర్షణ మళ్ళించి అందరికి సమాన అవకాశం ఇచ్చి, ప్రతి శాసన సభ్యుడు వారి నియోజక వర్గంలో ఏర్పడే సమస్యలను ఈ అసెంబ్లీ ఫ్లోరు నుండి తెలుపుకొనే అవకాశం కల్పిస్తారని కోరుతున్నాను. ఈవాళ 294 మంది శాసన సభ్యులను అదుపులో పెట్టే బాధ్యత తమరి భుజ స్కంధాలపై వున్నది. అందరు తమరితో సహకరిస్తామని వాగ్దానం చేస్తున్నారు గనుక ఎక్కువగా సమస్యలు వుండకపోవచ్చని నేను అనుకొంటున్నాను. తమరికి భగవంతుడు శక్తి సామర్థ్యాలను ప్రసాదించి, ఈ అయిదు సంవత్సరాల కాలంలో విజయవంతగా ఈ శాసన సభను నడుపుతారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి (తుంగతుర్తి):— అధ్యక్షా, ఈ రోజు మీరు సభాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు మిమ్మల్ని మనసారా హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. ఒక రైతు బిడ్డగా పుట్టి, న్యాయవాద పట్టా పుచ్చుకుని, న్యాయవాద వృత్తిలో న్యాయకోవిదులుగా పేరు పొంది, శాసనసభలో ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పేరు పొంది, పారిశ్రామిక సంస్థలకు అధ్యక్షులుగా వుండి అటు పారిశ్రామిక రంగానికి, పారిశ్రామికులకు, ఇటు కార్మికులకు కూడా ప్రోత్సాహం ఇచ్చి రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి కావడానికి ఎంతగానో కృషి చేశారు. ఈ నాడు శాసనసభాపతిగా ఎన్నిక అయి, ఈ శాసనసభా గౌరవాన్ని నిలుపగలరని ఆశిస్తూ అలా నిలుపుతారనే విశ్వాసం మాకు వుందని మనవిచేస్తున్నాను. మిమ్ములను అధ్యక్ష పదవికి నిలబెట్టిన సభా నాయకులు, ముఖ్యమంత్రి అయిన డా. చెన్నారెడ్డిగారిని ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. మీకు గత శాసనసభలో సభ్యులుగా వుండి మమ్ములను ఎలా ప్రోత్సహించారో, ఎలా ఉత్సాహపరిచారో మా అందరకూ బాగా తెలుసు. ఆనాడు అత్యవసర సమస్యలను సభాదృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని మేము ఎంత ప్రయత్నించినా ఆనాటి సభాధ్యక్షులు మాకు అవకాశం ఇవ్వక పోవడంవల్ల మేము ఉద్రేకపడినప్పుడు మీరు మాకు ఒక అన్నగా మమ్మల్ని సముదాయించి మా స్థానాలలో మమ్మల్ని కూర్చోబెట్టారు. ఈ రోజు కూడా మీరు మమ్మల్ని మీ తమ్మునిగానే చూడాలని కోరుతూ మీకు మరొకసారి మా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

11-00 గం. ఉదయం

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:— అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా శాసన సభాధ్యక్షులుగా ఎన్నిక అయినందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను.

ఈనాడు ఈ ప్రజాస్వామిక వ్యవస్థలో స్పీకర్ పాత్ర చాలా ముఖ్యమయినది. ప్రభుత్వాల భవిష్యత్తు స్పీకర్ల మీద ఆధారపడివుంటుంది. 1984 ఆగస్టులో అసెంబ్లీలో ఏమి జరిగిందో అందరికి తెలుసు. ఆనాటి ప్రభుత్వం కాన్ఫిడెన్స్ ఓటు తీసుకోవాలనుకున్నప్పుడు అసెంబ్లీలో అల్లరులు జరిగాయి. ఆ సందర్భంలో

అప్పుడున్న సభ్యులు అప్పటి స్పీకరుగారికి ఇబ్బంది కలిగించే విధంగా ఎలా ప్రవర్తించారో అందరకూ తెలుసు. శాసనసభలో స్పీకర్ పాత్ర ప్రాధాన మైనది. కనుక తమరు ప్రభుత్వ భవిష్యత్తును, సభ్యుల గౌరవ మర్యాదలను కాపాడతారని ఆశిస్తున్నాను. చంద్రబాబు నాయుడుగారు చెప్పినట్లు సభ్యులకు ఇబ్బంది కలిగినప్పుడు వారి రక్షణకు మీరు పూర్తి బాధ్యత వహించవలసివుంది. సభను హుందాగా నడిపించడానికి సభ్యులు కోపరేట్ చేస్తే మీ పని సులభం అవుతుంది. మీ ఎన్నిక విషయంలో మేము సహకరించాము, కుడి ఎడమ అయినదని కొందరు చెప్పారు. ఇక్కడే కాదు, అక్కడ పార్లమెంటులో కూడా కుడి ఎడమ అయినది. ఇక్కడ తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో వుంటే అక్కడ కేంద్రంలో కాంగ్రెసు పార్టీ ప్రతిపక్షంలో వుంది. ప్రజాస్వామ్యంలో కుడి ఎడమ, ఎడమ కుడి అవుతూ వుంటాయి. మీ మీదవున్న గౌరవంతో, మీ మంచి తనం వల్ల మా ప్రతిపక్షం నుండి ఎవరినీ అభ్యర్థిగా నిలబెట్టలేదు. ఓటమికి భయపడి క్యాండిడేట్‌ను పెట్టలేదనుకుంటే అది పొరబాటు, మా ప్రతిపక్షాలవారం ప్రభుత్వంతో సహకరించాము. మా సహకారాన్ని మీరు సభను హుందాగా నడవాలని కోరుతున్నాను. కాంగ్రెసు మంత్రులు కొందరు అనవసరమైన ప్రసంగాలు చేయడం మంచిది కాదు. ప్రతిపక్షం వారిని ఇరిటేట్ చేయకుండా మంచి సమాధానాలు ఇచ్చి సభను హుందాగా నడిపించడానికి ప్రభుత్వ పక్షం వారు కూడా సహకరించేట్లు తాము చూడాలని కోరుతున్నాము. మేము ఇచ్చే మంచి సలహాలను వారికి ఇష్టమైతే స్వీకరించవచ్చు, లేదా వ్యతిరేకించవచ్చు, అయిదు సంవత్సరాలు పరిపాలించడానికి ప్రజలు వారికి అవకాశం ఇచ్చారు కనుక వారు తమ పరిపాలనలో మంచి పేరు తెచ్చుకోవాలని, మేమేదైనా విమర్శలు చేసినప్పుడు మా మీద కక్షతో చేశారని వారు భావించకుండా సభను హుందాగా, గౌరవంగా నడపాలని కోరుతున్నాను. మెటల్ డిక్టేటర్స్ ఒక వైపుననే పెట్టారు. పెడితే అటు మంత్రులు వచ్చే ద్వారంవద్ద కూడా పెట్టాలి. అటు పెట్టకుండా మేము ప్రవేశించే మార్గంలోనే పెట్టటం మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్:— ఐ విల్ లుక్ ఇన్‌టు ఇట్.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:— భారతదేశంలోనే మీరు బెస్ట్ స్పీకర్ అనిపించుకోవాలని, అటువంటి శక్తి సామర్థ్యాలు భగవంతుడు మీకు ఇవ్వాలని ప్రార్థిస్తూ మరొకసారి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసు కొంటున్నాను.

شری ابراهیم بن عبداللہ مسقطی ( یاقوت پورہ ) :— جناب اسپیکر صاحب میں اور ہماری پارٹی کیجانب سے دلی مبارکباد دیتا ہوں - میں امید کرتا ہوں کہ آپ ضرور انصاف کرینگے - گذشتہ پانچ سال میں ہم نے کئی سوالات ڈالے تھے لیکن کوئی بھی سوال منظور نہیں ہوا - سابق حکومت نے کئی تیقنات اس فلور پر دیئے تھے لیکن کوئی عمل نہیں ہوا - میں آپ سے گذارش کرتاہوں کہ آئیندہ آنیوالے ۵ سال کیلئے اللہ تعالی آپ کو اس کرسی پر رکھے اور انصاف کرتے رہیں - میں امید کرتاہوں کہ آپ ضروری ہمارے ساتھ انصاف کرینگے - آپکو معلوم ہی ہیکہ تلنگانہ کے ساتھ کتنا نا انصافی ہوئی ہے - اور اسکے ساتھ ساتھ اولڈ سٹی کیلیئے بھی کتنی نا انصافی ہوئی ہے آپ بخوبی واقف ہے - آپ اب انصاف کی کرسی پر بیٹھے ہیں آپ پارٹیوں سے بالاتر ہوکر چاہے وہ ہندو ، مسلمان ، سکھ اور عیسائی ہو سب کے ساتھ انصاف کیا جائے - آندھرا پردیش کے جو بھی مسائل ہیں ہم لوگ آپکے سامنے لائینگے اور آپ حکومت سے انصاف کروانا چاہیئے اور حکومت جو بھی تیقنات دیگی اسکو پورا کروانا چاہئے - میں پھر آپکو دلی مبارکباد دیتا ہوں -

సభాపతిగా మీరు రాణించి, సభయొక్క హుందాతనాన్ని, ప్రజాస్వామ్య 11-20 గం.
విలువలను కాపాడి మెదక్ జిల్లాకు పేరు తెస్తారని ఆశిస్తూ మరొకసారి హృదయ ఉ.
పూర్వకమైన అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. సంతోషరెడ్డి (ఆర్మూరు) :—అధ్యక్షా, మీరు తొమ్మిదవ శాసన సభకు అన్ని పార్టీల ఆమోదముతో ఏకగ్రీవంగా ఎన్నిక అయిన శుభ సందర్భములో హృదయపూర్వకమైనటువంటి అభినందనలు తెలియజేస్తున్నాను. మీ గురించి నేను వేరుగా చెప్పవలసింది ఏమీ లేదు. 1988 లో మీతోబాటు రెండు సంవత్సరాలు శాసన సభ్యుడిగా వుండే భాగ్యం కలిగినప్పుడు మీకు దగ్గరగా వుండి మీ కార్యక్రమాలను, మీ ప్రేమాభిమానాలను చూరగొనే అవకాశం నాకు లభించింది. మీరు ఎంతో హుందాగా, వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రేమతో, అభిమానముతో చనువుగా వుండే మీ యొక్క స్వభావంనన్ను ఎంతో ఆకర్షించింది. మీరు అంటే నాకు ఎంతో గౌరవం కలిగిందని మనవి చేస్తున్నాను. అంతేగాకుండా మీరు విద్యార్థి దశలోనే విద్యార్థుల ప్రేమాభిమానాలను చూరగొని విద్యార్థులచేత, రామచంద్రారెడ్డిగారు నేతాజీ అని పిలువబడిన మీరు సార్థక నామధేయులు, అదృష్టవంతులు, ప్రజా జీవితములో వుండి అయిదుసార్లు యీ సభకు ఎన్నిక కావడం అందరికీ తెలిసినటువంటి విషయము. ప్రజలకు మీరు చేసిన కృషి, ప్రజలపట్ల మీరు అవలంభించిన సేవాభావం మీరు అయిదుసార్లు ఎన్నిక కావడానికి దోహదం చేసింది. అలాంటి అనుభవం వున్న మీరు తొమ్మిదవ శాసన సభకు సభాపతిగా ఎన్నుకోబడడం ఎంతో ఆనందంగా వుంది. తమరు న్యాయశాస్త్ర కోవిదులు, చక్కగా అందరిని

కలుపుకొనిపోయి యీ శాసన సభ గౌరవాన్ని, మర్యాదను కాపాడతారనే విషయములో సందేహం లేదు; సంపూర్ణమైనటువంటి విశ్వాసం వుందని తెలియ జేస్తూ ఒకటి మాత్రము విజ్ఞప్తి చేస్తున్నాను. ఆఖరి క్రమములో వెనుక కూర్చున్న మమ్ములను కాస్త చూడండి. తమరు నిర్లక్ష్యం చేస్తారని కాదు. కొంత మీ దృష్టిని అన్ని వైపులా సారించి చూడవలసిందిగా కోరుతున్నాను. సమస్యల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని, అతి క్లిష్టమైనటువంటి, సున్నిత మైనటువంటి సమస్యలను శాసనసభ దృష్టికి తీసుకురావాలన్నప్పుడు అందరికి అవకాశం కల్పించి చర్చలు కొనసాగిస్తారనే విశ్వాసం వుంది. మీకంటే ముందు అయ్యదేవర కాళేశ్వరరావు, బి. వి. సుబ్బారెడ్డి, దశరథరామిరెడ్డి, కోన ప్రభాకరరావు లాంటి మహానుభావులు ఆ అధ్యక్ష స్థానాన్ని అలంకరించిన పరంపర కొనసాగించే భాగ్యం తమకు కలిగింది. అవే సంప్రదాయాలను తమరు కొనసాగిస్తారని ఎలాంటి రాగద్వేషాలకు, రాజకీయ వివక్షలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారని దుష్ట సాంప్రదాయాలకు దూరంగా వుంటారని పూర్తి విశ్వాసం వుంది. మేము ఎప్పుడైనా పొరపాటునా అన్‌పార్లమెంటరీ ల్యాంగ్వేజ్ వాడినప్పుడు, యింకేదైనా అధిగమించి ప్రవర్తించినప్పుడు శిక్షించే అధికారము మీకు వున్నప్పటికీ, జైలుకు పంపించే దుష్టసాంప్రదాయానికి మాత్రము దూరంగా వుండాలని కోరుతున్నాము. మీరు సమర్థులు, మీకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించి మేలు చేయాలని కోరుతున్నాను. తమరిని సభాపతి చేయాలని సముచితమైనటువంటి నిర్ణయం తీసుకున్న మా ప్రియతమ నాయకుడైన డాక్టరు యం. చెన్నారెడ్డిగారికి యీ సందర్భములో ప్రత్యేక అభినందనలను తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):— అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు అభినందనలు. స్వపక్ష ప్రతిపక్ష మేలి కలయిక మీ సామ్రాజ్యం ఆ సామ్రాజ్యానికి అధినేత ఎవరు కావాలనేది వచ్చినప్పుడు, ముఖ్యంగా ప్రతి పక్షాలకు సంబంధించిన వారందరము మిమ్మలనే కోరుకున్నాము. మీకంటే మంచి వ్యక్తి మరొకరు కానరాక మిమ్ములను నిర్ణయించుకోవడం జరిగింది. మంత్రులు ఎవరు వస్తారు, ఎవరు పోతారనేది మాకు అప్రస్తుతం. అది లీస్ట్ అండ్ లాస్ట్. కాని యీ సభాపతి పదవికి మీరే కావాలని కోరుకున్నాము. ప్రజా స్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షము అంటే ఉప్పు లేని పప్పు. ఈ ప్రభుత్వము సభ బయట ఉన్న మైనారిటీస్‌ను రక్షించవలసిన బాధ్యత వుంది. ఈ సభలో ఉన్న మైనారిటీస్‌ను తమరు రక్షించవలసిన బాధ్యత గురించి వేరే చెప్పనక్కర లేదు. ఇవాళ యీ సభలో మిమ్ములను అభినందిస్తున్న సందర్భములో ఎన్నో రకాలుగా యిక్కడ చూశాము. అది యీ సభా మర్యాదకు సంబంధించినదిగా భావించడం లేదు. అది కేవలం తమ ఎన్నిక సందర్భంలో అభినందన తెలిపే కార్యక్రమముగా భావిస్తున్నాము. తమరు ఎం. ఎల్. ఎ. లకు క్వార్టర్సు ఎలాట్‌మెంట్ విషయములో అవలంభించిన పంథా మమ్ములను ముగ్ధులను చేసింది. మీకు ఏమి కావాలి చెప్పండి, తరువాత మేము చేస్తాము అని మీకు చెప్పినప్పుడు మేము కొంత తగ్గవలసి వచ్చింది. అట్లా యిచ్చిపుచ్చుకునే పద్ధతి అవలంభిస్తే ప్రశాంతంగా నడుస్తుంది. మీరు స్వపక్షము గురించి మరచి పోవాలి,

అది ఛైర్ కు కావలసిన మొదటి లక్షణము. తప్పకుండా ఆ సాంప్రదాయము నెలకొల్పుతారని ఆశిస్తున్నాను పదవి వచ్చిన తరువాత కొంత మంది వ్యక్తులకు గౌరవం వస్తుంది. కాని కొంతమంది వ్యక్తులుదానిని అలంకరించినప్పుడు ఆ పదవికే గౌరవము వస్తుంది. అలాంటి మీరు ఈ సాంప్రదాయాన్ని నెలకొల్పాలని కోరుకుంటున్నాను. అధ్యక్షా, ఈ దేశ పిప్రిసైడింగు ఆఫీసర్సులో మీరే అన్ని 11-30 ఉ. విషయాలలోను ముందు ఉండాలని మనవిచేసున్నాను. దానికి మా పార్టీ ఎల్ల వేళలా తమ ప్రక్కన ఉంటుందని మనవిచేస్తూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అభినందనములు అర్పిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎమ్. వెంకటేశ్వర రావు (డిచ్‌పల్లి) :—అధ్యక్షా, తమరు సభాధ్యక్షులుగా ఎన్నికైనందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. మేము మొదటినుంచి శ్రీ పి. రామచంద్రా రెడ్డిగారు సభాధ్యక్షులుగా అయితే బాగుంటుందని అనుకొంటున్నాము. మీరు లోగడ ఇండిపెండెంటుగాను, అధికార పక్షంలోను, ప్రతిపక్షంలోను ఉన్నారు. తమకు అన్ని విషయాలు తెలుసు. తమ గురించి మేము ఎక్కువగా చెప్పవలసింది ఏమీ లేదు. సభ్యుల గౌరవం పెరిగితేనే శాసనసభ గౌరవం పెరుగుతుంది. కనుక తమరు శాసనసభ గౌరవం పెంచడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నాను. తమకు మేము ఎల్ల వేళలా సహకరిస్తామని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. విఠల్ రెడ్డి (రామాయంపేట) :—అధ్యక్షా, తమరు ఈ రోజున సభాపతిగా ఎన్నిక కావడం మాకు ఎంతో సంతోషంగా ఉంది. మీరు అనుభవం కలిగిన వారు, అటువంటి మిమ్ములను సభానాయకులు డాక్టరు ఎమ్. చెన్నా రెడ్డి గారు సభాపతిగా నిర్ణయించినందుకు మేము ఎంతో సంతోషిస్తున్నాము. మేము ఈ మధ్య ఎన్నిక అయినాము, ఎన్నికైన తరువాత మేము అనేక చేదు అనుభవాలు ఎదుర్కోవలసి వచ్చింది. ఈ మధ్య జరిగిన అనుభవం ఇప్పుడు మీ ముందు పెట్టదలచుకోలేదు. అది మీ కందరికి తెలుసు అది పెక్సలైట్ల సమస్య. దీనిని శాశ్వతంగా పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకుంటే బాగుంటుందని ఈ సభాముఖంగా మనవిచేస్తున్నాను. ఈ రోజున మీరు శాసన సభాపతిగా ఎన్నికైన సందర్భంలో మీకు అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. శ్రీపాద రావు (మంథని) :— అధ్యక్షా, కిడ్నాప్ కు గురి అయిన శ్రీ ఎమ్. వెంకటేశ్వర రావుగారికి, శ్రీ ఎ. విఠల్ రెడ్డిగారికి అవకాశం ఇచ్చినందుకు, అలాగే మండలాధ్యక్షుడు కిడ్నాప్ కు గురి అయిన ప్రాంతానికి చెందిన నాకు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీ అనుభవాన్ని పురస్కరించుకొని 6వ శాసనసభకు అధ్యక్షులుగా మిమ్ములను ప్రతిపాదించినందుకు సభానాయకులైన డాక్టర్ ఎమ్. చెన్నా రెడ్డిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే ప్రతిపక్ష నాయకులందరూ మిమ్ములను ఏకగ్రీవంగా ఎన్నుకొనుటకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇప్పుడు అపోజిషనునుంచి కొంతమంది సభ్యులు మాట్లాడుతూ ఏదైనా అనుభవం మీవల్లనే తెలుస్తుంది, కక్షలు సాధించవద్దు అని చెప్పారు. అనుభవంమీద వారు

ప్రతిపక్షం అయినారు, మేము రూలింగు పార్టీ అయినాము. ఎవరైనా సరే సభాధ్యక్షులు చెప్పినది ధిక్కరించకుండా ఉండాలి. మేము కూడా సభా మర్యాదను నిలబెట్టేటట్లు మెలుగుతామని చెబుతూ మరొకసారి సభాధ్యక్షులకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి.హెచ్. జయరాంబాబు (గుంటూరు-2):-- అధ్యక్షా, 9వ శాసన సభకు మీరు సభాధ్యక్షులైనందుకు మిమ్ములను అభినందిస్తున్నాను. రాబోయే సెషన్సులో ప్రజా సమస్యలు-నిరుద్యోగ సమస్య, రైతాంగం సమస్య-ఇతర సమస్యలను చర్చించడానికి తగు సమయం కేటాయించాలని మనవిచేస్తున్నాను. సభానాయకులైన డాక్టరు ఎమ్. చెన్నారెడ్డిగారిని, క్యాబినెట్ మంత్రులను, ఈ సందర్భంలో అభినందిస్తున్నాను. అలాగే మిమ్ములను సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేయుటకు తోడ్పడిన ప్రతిపక్ష నాయకులకు కృతజ్ఞలు తెలుపుతున్నాను. భవిష్యత్తులో మాలాంటివారికందరికీ మాట్లాడే అవకాశం కలుగజేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. వీరప్ప (నల్లమడ) :- అధ్యక్షా, ఈ 9వ శాసనసభకు మీరు సభాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నేను ప్రత్యేకంగా మిమ్ములను అభినంధిస్తున్నాను. శాసన సభ్యులకు క్వార్టర్సు ఎలాట్ చేసే విషయంలో మీరు కలుగజేసుకన్నప్పటినుంచి మీరు స్పీకరు కావాలని ప్రతిఒక్కరు కోరుకుంటూ వచ్చారు. అందరి అభిప్రాయం ప్రకారం సభానాయకులు డాక్టరు చెన్నారెడ్డిగారు మీ పేరు ప్రతిపాదించడం, ప్రతిపక్ష నాయకులు కూడా మీరే ఉండాలని కోరడం చాలా శుభదాయకమైన విషయం. మీరు చాలా పర్యాయాలు శాసన సభ్యునిగా ఎన్నిక అయినారు. మీతో బాటు మేము కూడా చాలా కాలం గడిపాము. మాకు మీపైన చాలా విశ్వాసం ఉంది. మీరు ఈ పదవికి వన్నె తెస్తారని నమ్మకం ఉంది. ప్రతిపక్షాలవారు మాట్లాడుతూ స్పీకరుగారు స్వపక్షాన్ని మరచిపోవాలని చెబుతారు. అటువంటప్పుడు మీరు నిష్పక్షపాతంగా ఉండవలసి వస్తుంది.
11.40 ఉ. యింతమంది సభ్యులు ఉన్నప్పుడు మాట్లాడేదానికి అవకాశం లేకుండా ప్రతిపక్షం ఒకటే సమస్యలు సభ ముందుకు పెట్టే అవకాశం ఉండేది. ఎటువంటి వాటిలో స్వపక్షం వెనుకబడిపోదు. స్వపక్షం సమస్యలు సభ ముందుకు పెట్టక పోతే ఆ సమస్యలు పరిష్కారం కాకుండా ఉండిపోతాయి. కనుక స్వపక్షం, ప్రతిపక్షం అనే వివక్షత చూపకుండా ప్రజలకు సేవ చేసేదానికి అందరికీ సమాన అవకాశం యివ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

شری بی - نرسمہا ریڈی :— میں اردو میں بات کرنا چاھتا ہوں کیونکہ ھانریبل اسپیکر صاحب اور میں عثمانیہ یونیورسٹی سے اردو میڈیم سے تعلیم حاصل کئے ہیں - میں بڑا فخر محسوس کرتا ہوں - سب سے پہلے میں اسپیکر صاحب کو مبارکباد دیتا ہوں - آپکی قابلیت اور گذشتہ بہتر کارناموں کی بنیاد پر کانگریس اور تمام اپوزیشن پارٹیوں نے آپکو یہ عہدہ سونپا ہے - ھمارے ہردلعزیز ڈاکٹر ایم چنا ریڈی صاحب کو بھی مبارکباد دیتا ہوں - آنیوالے دنوں میں

سب اپوزیشن پارٹیوں اور رولنگ پارٹی کو اپنے کانفیڈینس میں لیکر سارے ہندوستان میں ایک اچھا نمونہ پیش کریں - اپوزیشن پارٹیوں کے علاوہ رولنگ پارٹی کے ممبرس کو بھی بات کرنے کیلئے وقت دیں - میں آپکے اسپیکر منتخب ہونے پر ایک بار دلی مبارکباد دیتا ہوں -

శ్రీ పి. నారాయణరెడ్డి (మెదక్):— అధ్యక్షా, తమరు యీనాడు పోటీ లేకుండా యేకగ్రీవంగా స్పీకరుగా ఎన్నుకోబడినందుకు మెదక్ జిల్లా ప్రజల పక్షాన, నా పక్షాన హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. తమరు మెదక్ జిల్లాలో విద్యార్థి దశ నుంచి యెంతగానో ఎదిగినారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి డా. మర్రిచెన్నారెడ్డిగారికి చెప్పదలచుకున్నదేమిటంటే మా జిల్లాలో ఒక లోటు అన్నది ఉంది ఇంతకు ముందు మా జిల్లా నుంచి మంత్రులుగా, డెప్యూటీ స్పీకరుగా తీసుకోవడం జరిగింది కాని స్పీకరుగా యెవరిని తీసుకోలేదు, కాని మొట్టమొదటిగా మా జిల్లా నుంచి శ్రీ పి. రామచంద్రారెడ్డిగారిని స్పీకరుగా తీసుకోవడం చాలా సంతోషం, స్పీకరుగారికి మనవి చేసేదేమిటంటే యిప్పుడు ఈ శాసనసభలో సగం కంటే యెక్కువ మంది సభ్యులు క్రొత్తగా యెన్నికయిన వారు ఉన్నారు. వారికి యెక్కువ టైము మాట్లాడడానికి యివ్వాలని కోరుతున్నాను. తమకు పంచాయితీ సమితి అధ్యక్షునిగా శాసన సభ్యునిగా, ఐ.డి.సి. చైర్మన్‌గా యెంతో అనుభవం ఉంది. నేను సమితి అధ్యక్షునిగా ఉన్నప్పుడు మాకు, జిల్లా కలెక్టరుకు మధ్య మా జిల్లాలో యెన్నో కార్యక్రమాల గురించి తగాదాలు వచ్చినప్పుడు తమరు చొరవ తీసుకుని వాటిని పరిష్కారం చేసేవారు: ఈ సందర్భంగా తమరు స్పీకరుగా యేకగ్రీవంగా యెన్నికయినందుకు అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. రెడ్యానాయక్ (డోర్నకల్):— అధ్యక్షా, తమరు యీ సభకు సభాపతిగా యేకగ్రీవంగా యెన్నుకోబడడం యెంతో సంతోషకరమైన విషయం. నేను యీ రాష్ట్రంలో 40 లక్షల గిరిజనుల తరఫున తమరు స్పీకరుగా యెన్నికయిందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చి 4౨ సంవత్సరములయినా గిరిజనులకు, హరిజనులకు యింతవరకు తగిన సహాయం జరుగలేదు. ఈనాడు గిరిజనులకు నక్సలైట్స్ సానుభూతి తెలుపుతున్నారంటే యింతవరకు గిరిజనులకు తగిన అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరగకపోవడం వల్లనే వారు ఆ విధంగా సానుభూతి చూపించడం జరుగుతున్నది. ఇటువంటి సందర్భంలో యీ ౫ సంవత్సరముల కాలంలో గిరిజనుల సమస్య గురించి మాట్లాడడానికి తగిన అవకాశం యిస్తే ఆ సమస్యలు సభ ముందుకు తీసుకుని వచ్చి వాటిని పరిష్కారం చేసే అవకాశం ఉంటుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కారవాన్):— అధ్యక్షా, తమరు యీ 6వ శాసన సభకు సభాధ్యక్షునికి యెన్నికయినందుకు మా బి.జె.పి. తరఫున, నా తరఫున అభినందిస్తున్నాను. ఎందుచేతనంటే యీ క్లిష్ట పరిస్థితులలో కాంగ్రెసు పార్టీ

తరపున ఒక ఏకాభిప్రాయానికి వచ్చి ముఖ్యమంత్రిగారు తమ పేరును ప్రతిపాదించినప్పుడు తమరే స్పీకర్ గా ఉండాలని ప్రతిపక్ష సభ్యులమైన మేము అందరము కృషి చేయడం జరిగింది. తమరు యింతకు ముందు శాసన సభ్యులుగా సభలో చూపిన హుందాతనం యేదైతే ఉందో అదేవిధంగా యీ నాడు కూడా స్పీకర్ గా దానిని నిలబెట్టుకోవడానికి మేమంతా సహకరిస్తామని తెలియజేస్తున్నాను. ఈ నాడు సమాజానికి సేవ చేయడానికి యెన్నికయిన మేము అధికారంలో ఉన్న వారిని ఎదిరించి సమస్యలు పరిష్కరించుకోవడానికి మాకు అవకాశం కల్పించాలి. తమరు సీనియర్ అడ్వకేటు. వారు సలహాలు యిచ్చేవారు. అట్లాగే వారు సలహాలు
11.50 ఉ. యిచ్చినటుగానే-యిప్పుడు వారు అధ్యక్ష స్థానము వహించారు కాబట్టి పాలక పక్షానికి ప్రతిపక్షము నుంచి యిచ్చినటువంటి సూచనలు విషయంలో ఉత్తర్వులు యిచ్చే విధంగా పాలక పక్షానికి వారు సలహా యిస్తారని నాకు విశ్వాసం ఉన్నది. వారు ప్రతిపక్షములలో ఉన్నప్పుడు కూడా ఆనాడు ముఖ్యంగా పాలక పక్షానికి ప్రతిపక్షానికి రణరంగంలాగ యుద్ధం జరుగుతూ ఉంటే అటువంటి పరిస్థితులలో ఒక పెద్ద మనిషిగా గౌరవంగా అందరిని ప్రశాంత పరచి ప్రశాంత వాతావరణం కల్పించడానికి మీరు చేసినటువంటి ప్రయత్నాలు చూసినట్లయితే-తమరు స్పీకరుగా అజాతశత్రువుగా వ్యవహరిస్తారని మనవిచేస్తూ మిమ్మల్ని అభినందిస్తున్నాను. మిమ్ములను అభినందించడమే కాకుండా ఈ సందర్భంగా మిమ్మల్ని స్పీకరుగా ఎన్నిక చేయడం పట్ల ముఖ్యమంత్రి డాక్టరు చెన్నారెడ్డిగారికి కూడా అభినందనలు తెలుపుకుంటున్నాను. ఈ పరిస్థితులలో-ముఖ్యంగా క్లిష్టపరిస్థితులలో కనీసము కాంగ్రెసు ప్రభుత్వము మీలాంటి నుంచి ఉన్నతమైన వ్యక్తులను ఈ అధ్యక్షస్థానము అలకరింపచేసినందుకు మీకు, ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ తరపున మరొకసారి అభినందలు తెలుపుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. పురుషోత్తంరావు (సిరిపూరు) :— అధ్యక్షా, ఈవ శాసనసభకు అత్యున్నత స్థానమైన అధ్యక్ష స్థానమునకు మిమ్మల్ని ఎన్నుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. అందుకు నా హృదయపూర్వకమైన అభినందనలు తెలుపుకుంటున్నాను. నేను కొత్తగా ఎన్నికైన శాసనసభ్యుణ్ణి. మేము శాసనసభ్యులుగా ఎన్నికైన తరువాత గత నెల రోజులుగా స్పీకరుగా శ్రీ రామచంద్రారెడ్డిగారు తగిన వ్యక్తి అని అందరూ అనుకునేవారు. గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు వారి పేరు ప్రపోజ్ చేయడం తమరు సభాపతిగా ఎన్నిక కావడం నాకు చాలా ఆనందదాయకంగా ఉంది. నేను క్రొత్తవాడిని. ఇండిపెండెంట్ గా గెలిచాను. మాకు ఉన్నటువంటి సాధక బాధకాలు అర్థము చేసుకుంటారని నాకు నమ్మకం ఉంది. ప్రత్యేకంగా నేను మనవి చేసేది ఏమిటంటే అదిలాబాదు జిల్లా చాలా వెనుకబడిన జిల్లా. అదిలాబాదు జిల్లా సమస్యలు పరిష్కారము గురించి మాకు చేదోడు వాదోడుగా నిలిచి మిమ్మల్ని మీ వారిగా భావించి మా జిల్లా యొక్క సమస్యలు ప్రతిబింబింప చేయడంలో మాకు అవకాశం కల్పించాలని కోరుతూ మిమ్మల్ని అభినందిస్తూ శలవు తీసుకుంటున్నాను. . . జై హింద్ . .

శ్రీ పి. సుధీర్ కుమార్ (మలకపేట):—తమరు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మిమ్మల్ని అభినందిస్తూ మా నాయకుడు డాక్టరు మర్రి

చెన్నారెడ్డిగారు మిమ్మల్ని స్పీకరుగా ప్రతిపాదించినందుకు వారికి ఈ సందర్భములో అభినందిస్తున్నాను. మా విజ్ఞప్తిని ఏమిటంటే గత సంవత్సరములో యిప్పుడు ప్రతిపక్షంలో ఉన్న నాయకులు రాష్ట్రములోని కొంతమంది యువకులకు 20 రోజులు జైలుకు పంపించినటువంటి సంగతి ఈ సందర్భముగా గుర్తు చేస్తున్నాను. తమరు అటువంటి ఒత్తిడులకు లొంగరని, యువకులకు బాధ కలిగించరని మీ పైన నేను నమ్మకము పెట్టుకున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:—Mr. Speaker Sir, is he asking as a right to attack ?

శ్రీ ర. విద్యాధరరావు:—వారికి సభా హక్కులు గురించి తెలిసినట్లు లేదు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:—Any member, when making his maiden speech, there should not be any interruption. This is a Parliamentary practice. This is for the information of all the Hon'ble Members. మొట్టమొదటగా వారు మాట్లాడుతున్నారు. వారిని ఇంటరప్టు చేయడం మంచిది కాదు. ఈ రోజ ఫెలిసిటేషను సబ్జక్టు. దయచేసి తమరు సబ్జక్టు మీదనే ఉండండి...............

శ్రీ పి. సుధీర్ కుమార్:—అదే విధంగా సుప్రీంకోర్టు తీర్పు యిచ్చి 29 రోజులు తరువాత విడుదల చేసిన తరువాత కూడా—

మిస్టర్ స్పీకర్:—దయచేసి మీరు రేపు గాని, ఎల్లుండి గాని మాట్లాడవచ్చును. మీరు ఈ విషయం గురించి క్లుప్తంగా మాట్లాడండి.

శ్రీ పి. సుధీర్ కుమార్:— అటువంటి సంఘటనలు తిరిగి జరగకుండా ఉంటాయని మీ మీద నమ్మకం పెట్టుకుంటున్నాను. గౌరవనీయులైన శాసనసభ్యులు శ్రీ చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతూ తమరిని శాసనసభ్యులకు రక్షణ కల్పించాలని చెప్పినారు, గత శాసనసభలో ఉన్న ఒక శాసనసభ్యునికి రక్షణ కల్పించలేకపోయారు. యిప్పుడు శాసనసభ్యుల రక్షణ గురించి మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకరు:—మీరు సబ్జెక్టుకు కన్‌ఫర్మ్ అయి శుభాకాంక్షలు చెప్పి కూర్చోండి

శ్రీ పి. సుధీర్ కుమార్:— మిమ్మల్ని అభినందిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:—దయచేసి అవకాశం యివ్వని వారు క్షమించాలని— సమయం యివ్వలేదు, కఠినుడు అని భావం పెట్టుకోవద్దని మనవి చేస్తున్నాను. యింతకంటే ఎక్కువ సమయం ఏ స్పీకరు యివ్వరు. మీరు అంతా సమిష్టంగా సభను ఉయప్రదంగా నడపాలని అ దగూ ఆశిసూ మాట్లాడినారు. నేను కూడా సాంప్రదాయంగా కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ఇండివిడ్యువల్‌గా కాకుండా మీరు అంతా సమిష్టిగా చెబితే బాగుంటుంది. ఎవరైతే ఉపన్యాసము

యిచ్చి సలహాలు యిచ్చినారో వాటిలో అర్హమైనటువంటివి ఉన్నాయో వాటిని తీర్చడానికి ప్రయత్నం చేస్తాను. మాట్లాడిన వారికి మాట్లాడని వారికి కూడా సమిష్టిగా అభినందనలు తెలుపుకుంటున్నాను. భారత దేశములో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రతిష్ట పెంచడానికి మీ అందరి సహాయ సహకారాలను తీసుకుని పెంపొందించడానికి తప్పకుండా ప్రయత్నిస్తాను. ముఖ్యంగా సభానాయకులు, ప్రధాన ప్రతిపక్ష నాయకులు, అందరి ప్రతిపక్ష నాయకులు, గౌరవ సభ్యులు నాకు ఈ స్పీకరు పదవి అవకాశం కల్పించారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి, ఫ్లోరు లీడరు డాక్టరు చెన్నారెడ్డిగారిని, ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీ యన్. టి. రామారావుగారిని, తతిమా అందరు ప్రతిపక్ష నాయకులను గౌరవ శాసనసభ్యులను నాకు ఈ అవకాశం యిచ్చినందులకు హృదయపూర్వకంగా అభినందనలు తెలుపుకుంటున్నాను. నేను నిజంగా సీనియరు మెంబరునే. నన్ను ఎవరు పదవిపైన చేయరనినమ్మి నిరాశబడి యిక ఏ పదవి రాదని గత శాసనసభలో నే రిటైరు కావాలనుకున్నాను. ఈసారి రిటైరు కాకూడదనుకున్నాను. తమరు తప్పుగా అర్థము చేసుకోకుండా ఉంటే — డాక్టరు చెన్నారెడ్డిగారు నేను విద్యార్థిగా ఉన్నప్పుడు వారు నా నియోజకవర్గానికి ప్రాతినిధ్యము వహించారు వారు అప్పుడు ప్రాతినిధ్యము వహించిన నియోజక వర్గానికి నేను యిప్పుడు ప్రాతినిధ్యమువహిస్తున్నాను. నేను చిన్నప్పుడే — విద్యార్థిగా ఉన్నప్పుడే శ్రీ రామానందతీర్థ, శ్రీ రామకిషన్‌రావు గారు, శ్రీ కొండా వెంకటరంగారెడ్డి గారి ఆధ్వర్యములో ఆ పార్టీలో ఉండిన వాడిని, తరువాత స్పెషల్‌గా చెన్నారెడ్డిగారి ఆధ్వర్యములో ట్రైన్ అయిన వాడిని వారు నిలబడమంటే నిలబడి వచ్చినాను. నాకు ఏ పదవి రాదనుకున్నది కాంగ్రెసు పార్టీ నన్ను స్పీకరుగా ఎన్నిక చేసి ఏపదవి రావనుకున్న నన్ను కాస్త బ్రేక్ అప్ చేసినారు. వారికి, వారి పార్టీ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. చరిత్రాత్మకంగా అన్ని పార్టీలు, తమరు ప్రధాన ప్రతిపక్ష నాయకులు, ప్రతిపక్ష నాయకులు, నా పేరును ప్రతిపాదించినందుకు వారందరికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుకుంటున్నాను. ఈ శాసనసభను మీకు ఎట్లాగయితే ఎక్స్‌పెక్టు చేస్తున్నారో ఆ విధంగా తప్పకుండా నడుపుతానని హామీ యిస్తున్నాను. నాకు ఉన్న అనుభవం నాకంటె యింకా ఎక్కువ అనుభవం కలిగినటువంటి సభానాయకులు, ప్రతిపక్షనాయకులు ఉన్నారు. నా విధిలో మీ అనుభవాలు తప్పకుండా తోడ్పడుతాయని ఆశిస్తున్నాను. మీ అనుభవాలతో మన సమస్యలను ముందుకు తీసుకుని పోయి రాష్ట్రాన్ని చక్కగా ప్రజానీకం ఆశించిన విధంగా తీర్చి దిద్దడానికి శాసన సభాపతిగా నేను ప్రయత్నం చేస్తానని మీకు వాగ్దానము చేస్తున్నాను. అయితే శాసనసభ డ్యూటీ చాలా చిక్కుతో కూడుకున్నది ప్రప్రథమంగా నేను డిస్‌ప్లిన్ గురించి యిదివరలో చాలా సారు ప్రయత్నం చేస్తూ వచ్చాను. నేను రెండు సార్లు ఓడిపోయాను.

12.00 మ. అయిదు సార్లు గెలిచాను శాసనసభకు రావడానికి. గెలిచినప్పుడల్లా, ఇక్కడకు వచ్చి, డిసిప్లిన్ చాలా ముఖ్యమైనదని తోటి సభ్యులతో కోరేది ఎంత ఎగ్జయిట్‌మెంట్ వున్నా ఓపితో దాన్ని సరిదిద్దే ప్రయత్నము చేసేది అది నా సౌభాగ్యము ప్రతిసారి ఎంత ఎగ్జయిట్‌మెంట్ వున్న సభ్యుడు కూడా 25

ఏండ్లలో నేను చెప్పే మాట విని, సభను ఆర్డరులోకి తెచ్చి, మరల ప్రొసీడింగ్స్ జరిగేవి. ఆ నాలెడ్జిని గాని, లేక ఆ అనుభవాన్ని గాని ఇక్కడ సంపూర్ణంగా వాడుకొని; ఈ హౌస్‌ను ఆర్డరులో పెట్టడానికి ప్రయత్నించి, జయప్రదంగా నడుపుతానని నాపై నాకు నమ్మకం సెల్ఫ్ కాన్ఫిడెన్స్ వుంది. దాన్ని తప్పకుండా నెరవేర్చగలుగుతాను. అసెంబ్లీ విషయంలో గాని, పార్లమెంటు విషయంలో గాని, మన బ్రిటీషు సంప్రదాయం వెనుకటి స్పీకర్ విషయం హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో క్వీన్ ఎలిజబెత్ గారు వచ్చినప్పుడు, అప్పటి ఛాన్సలర్ ఏమన్నారంటే కొత్తగా ఎన్నికయిన హౌస్ ఆఫ్ కామన్స్ సభ్యులను గురించి Go and assemble yourself to elect a learned man to be your Speaker, ఇది నేను వైజ్ మ్యాన్ అని కాదు కానీ, మీ అందరికి అక్కడ ఇంగ్లండులో ఎట్లా అయితే ఆదేశాలిచ్చారో, అనుకోకుండా ఫ్లోర్ లీడరు గారు నా పేరు చెప్పడం, మీరందరూ స్పాంటేనియస్‌గా అంగీకరించడం వల్ల, నాపైన బాధ్యతలు పెరిగిపోయాయి. నేను తప్పనిసరిగా నిష్పక్షపాతంగా రూల్సులో ఏమి వ్రాశారో, ఈ రూల్సు ప్రకారం ఇక్కడ ప్రెసిడెన్స్ డెవలప్ చేశామో, ఆ ప్రెసిడెన్స్ ప్రకారం సభను తప్పకుండా, జరిపిస్తానని మనవి చేస్తున్నాను. పోతే, 'హౌస్ ఆఫ్ కామన్స్‌లో స్పీకరు అంటాడు It is Mr. Lenthall in 1642—I have neither eyes to see nor tongue to speak in this place, but the House is pleased to direct me whose servant I am here., కనుక మీరు చెప్పింది నేను పాటించడం గాని, నేను చెప్పింది మీరు పాటించడం అనే సమస్య వుండదు. ఎక్కడైనా ఇండిసిప్లిన్, డిసార్డరు తక్కినవన్నీ ఏది చేసినా నాకు స్టాట్యుటరీ రైట్స్ లేవు, కానిస్ట్యూషనల్ రైట్స్ లేవు. దానికొక చాప్టర్ లేదు, ఏమి చేసినా ఈ హౌస్‌ను అడిగి, హౌస్ సమ్మతితోనే చేసేది వుంది. ఎప్పుడు కూడా నా డైరెక్షన్ అనేది వుండదు. కనుక ఇదే మదర్ పార్లమెంటులో చెప్పబడ్డది. నేను కాంగ్రెసు సభ్యుడిని నేను ఇండిపెండెంటుగా నిలబడ్డా అప్పుడున్న సభ్యులందరకు తెలుసు. నేను కాంగ్రెసు పార్టీ వాణ్ణి. వాళ్ళకు అవసరం లేదని అంటే మేము పదకొండు మంది సభ్యులము – అప్పుడున్న సభ్యులకు తెలుసు. ఇక్కడే కూర్చున్నామని చెప్పాము. అయితే ఈ పార్టీని వదలాలి కదా అని కొందరు స్నేహితులు అడిగారు. దీనికి సంబంధించి, ప్రప్రథమమైన స్పీకరు మావలంకర్ గారు పార్లమెంటులో ఆయనను ఇదే సమస్యపై అడిగినప్పుడు, ఆయన ఈ విధంగా చెప్పారు– 'It is obviously not possible in the present conditions of our political and parliamentary life to remain as insular as the English Speaker so far as the political life goes. But, the Indian Speaker, acting as such, will be absolutely a non-party man meaning thereby that he keeps aloof from party deliberations and controversies. He does not cease to be a politician merely by the fact of his being the Speaker. We have yet to evolve political parties and healthly conventions about the Speakership. The principle today that once a Speaker, he is not opposed by any party in the matter of his election, whether in the Constituency or in the House so long as he thinks to continue as Speaker. To expect a Speaker to be out of politics altogether

without the corresponding convention is perhaps entertaining contradictory expectations. Though a Congress man, it would be my duty and efforts to deal with all Members and sections of the House with justice and equality. It would be my duty to be impartial and remain above all considerations of party or political career." He further said: 'I may mention here the necessary counterpart of this convention. It is that the Speaker has to abstain from active participation in all controversial topics or politics. The essence of the matter is that the Speaker has to place himself in that position of a Judge. He is not to become a partisan so as to avoid unconscious bias for against a particular view and thus inspire confidence in all sections of the House about his integrity and inpartiality. If we are able to build up this convention on our own, then only we shall be able to justify in course of time the other one about the Speaker's seat being uncontested. ఈ విధంగా ఇది మొదటిసారి కాదు. ఒక రాజకీయ పార్టీలో వుండి కూడా తాను కాంట్రోవర్సియల్ ఇస్యూలో తప్పుకొని, పార్టీని బిల్డప్ చేయడానికి పార్టిసిపేట్ కావడంలో తప్పులేదు. కనుక కాంగ్రెసు పార్టీకి గాని, ఏ పార్టీకి నేను సంబంధించిన వాణ్ణి అయినా, రాజీనామా ఇవ్వవలసిన అవసరం లేదు. గైడ్ లైన్స్ ప్రకారం నేను తప్పకుండా పని చేస్తానని వాగ్దానము చేస్తూ, మీరు సంపూర్ణ సహకారము ఇస్తానని—మొత్తం భారత దేశములో ఒక ఆదర్శవంతమైన హౌస్‌గా కావలెనని నా అభిలాష. మీ అందరి కోరికపై నేను అంగీకరించాను. మీ అందరి సంపూర్ణ సహకారముంటే. ఇంకా చాలా విషయాలున్నాయి. చాలా మంది యువకులు వచ్చారు. రేపు చాలా బాధ్యతలు మీపై వుంటాయి. మీరు చాలా విషయాలు నేర్చుకోవలసి వుంటుంది. నేను శాసన సభ్యుడిగా—ఏ పార్టీ యువకులైనా, గత 6 సంవత్సరాలలో చాలా విషయాలలో నేను కూర్చొని చర్చించి ట్రెయినింగ్ పొందాను. హౌస్ ప్రొసీజరును తెలుసుకోవలెను. ఆ తరువాత ఏ హక్కులున్నాయో తెలుసుకోవలెను. ఏ విధంగా నోటీసు ఇవ్వాలి, ఏవిధంగా ఎజెండాలోకి నోటీసులు వస్తాయి? ఇవన్నీ తెలుసుకొనేది వుంది. రూల్సు లేకుండా అడగడం న్యాయం కాదు.

హౌస్‌లో అప్పుడప్పుడు కొంత అల్లరి అవసరమే. ఎందుకంటే, ప్రెస్ వారికి బోర్ అయిపోతుంది. అయితే రోజూ అదే పని పెట్టుకుంటే, వారు కూడా వ్రాయరు. అప్పుడప్పుడు కొన్ని ఎమోషన్స్ ఇస్యూ వుంటాయి. దయచేసి, దాన్ని మనము కొంతసేపు టాలరేట్ చేసినా, డిసిప్లిన్ కొరకు ప్రయత్నం చేయడంలో సభ్యులందరూ సహకరిస్తారనే నమ్మకము నాకుంది. ప్రెస్ వారితో నాదొక రిక్వెస్ట్. మంచి డెలిబరేషన్స్ కూడా—ఎకనామికల్ ప్రొబ్లమ్స్ వున్నాయి మనకు. దాని మీద గౌరవ సభ్యులు ఎవరయినా మంచిగా మాట్లాడితే అది పేపర్లో వచ్చి, సామాన్య జనానికి చేరితే, వ్యూస్‌ని కంట్రిబ్యూట్ చేయడంలో ప్రభుత్వము లేక శాసన సభ ఏ విధంగా ఆలోచిస్తున్నదని అనడంలోనూ, రిసోర్సెస్ పెంచడంలో మనము ఏవిధంగా కృషి చేస్తున్నాము అని అనడంలోనూ, ప్రజలకు చాలా తోడ్పడుతుంది. అది మానివేసి, బ్యాడ్

యాస్పెక్ట్స్‌ని ఎక్కువగా ఫోకస్ చేస్తే, అది చదివిన వారికి అంత వుపయోగ ముండదని నా వ్యక్తిగత భావన. చాలా విషయాలు కరెక్టుగా చేస్తారు ప్రెస్ వాళ్ళు. కాని ఇదొకటి, నా మనస్సులో వున్నది చెప్పకతప్పదు. శాసన సభ లోపల గాని, బయట గాని, మన సభా నాయకులున్నారు, శాసన సభ్యుడిని అందరూ గౌరవించవలసిందే. మనము కూడా మన పరిధిలోపల వుండవలసిందే. గౌరవించనప్పుడు, ఎవరినైనా క్షమించేది లేదు. నాతో మీరు అందరూ ఏకీభ విస్తారని, అటువంటివి ముఖ్యమంత్రిగారికి గాని సంబంధిత మంత్రి గారికి గాని వచ్చినట్లయితే, ఆ విషయం పై వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది. ఈ సభలోకి రాగానే దేశం, ప్రజలము అని మనము భావిస్తే ఏ చిక్కు సమస్యా రాదు. రూల్సు బుక్ తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ తయారై వుంది. సభ్యులు వెంటనే దాన్ని ఖరోగా చదవాలి. మంచి డిబేట్స్ చేయండి. మంచి విషయాలు మాట్లాడే వారిని ఆపము. ఏదయినా మనం మాట్లాడేటప్పుడు, మననోటి నుండి మాట వెళ్ళక ముందు—ఇతరులను అల్లరి చేసే పద్ధతికి పోకూడదు. ఈ అసెంబ్లీ చాలా సాంప్రదాయంగా నడచిన అసెంబ్లీ. దేశములో ఇతర అసెంబ్లీల వలె అంత చెడ్డ పేరు తెచ్చుకోలేదు. ఎప్పుడు కూడా. అక్కడక్కడ ఎమోషన్స్ తప్ప, అసెంబ్లీ చెప్పుకోదగ్గ చెడ్డపని చేయలేదు. నా కంటే వయస్సులో పెద్ద వారు వున్నారు. మీకు ఏ సమస్య వున్నా, హౌస్‌లో రెయిజ్ చేయడం కంటే, బి.ఎ.సి.లో మీ నాయకులున్నారు, వారిద్వారా చెప్పి, చేస్తే హౌస్ చాలా స్మూత్‌గా నడుస్తుంది. అట్లా కాకుండా ఇక్కడ రెయిజ్ చేస్తే, ఇబ్బందిగా వుంటుంది. అక్కడ బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో ఏమీ రైజ్ చేయకుండా ఇక్కడ ఈ సభలో పాయింట్లు రైజ్ చేస్తే చాలా యిబ్బంది ఉంటుంది. నా కంటే చిన్నవారు యిక్కడ సభ్యులు నన్ను అభినందించారు. పెద్దవారైన సభ్యులు నన్ను ఆశీర్వదించారు. ఈ విధంగా యిక్కడ అందరు సభ్యులు నన్ను సుహృద్భావంతో ఆశీర్వదించినందుకు గుడ్ విషెస్ చెప్పినందుకు వారికి నా కృతజ్ఞతలు తెలుపు కుంటూ సెలవు తీసుకుంటున్నాను.

12–10 మధ్యాహ్నం

## ప్రకటనలు

### 1. సభా కార్యక్రమాల సలహా సమితి ఏర్పాటు

Mr. Speaker :—Under Rule 209 of the Rules of Proceedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I nominate the following Members to be on the Business Advisory Committee :

Chairman :

Mr. Speaker

Members :

Dr. M. Channa Reddy, Chief Minister

Sri K. Rosaiah, Minister for Legislative Affairs

Sri D. K. Samarasimha Reddy, Minister for Revenue

Sri P. Sambasiva Raju

Sri K. Saireddy

Sri N. T. Rama Rao

Sri K. Vidyadhara Rao

Sri P. Nageshwar Rao

Sri B. Venkateshwar Rao

Special Invitees :

Sri Ch. Vidyasagar Rao

Sri C. Narsi Reddy

Sri Mohd. Amanullakhan

Sri M. Omkar

The Business Advisory Committee will meet today immediately after the Governor's address.

### గవర్నరు ప్రసంగము సా. 4-00 గం.లకు

Mr. Speaker :—The Governor will address the Members of the Legislative Assembly at 4-00 P. M. today, i. e., the 4th January, 1990. After the Governor's address, the House will meet again at 9-00 A. M. tomorrow.

Mr. Speaker :—Now the House stands adjourned to meet again at. 4-00 P. M. today.

(Then the House adjourned at 12-15 P. M. to meet again at 4-00 P. M.)